

# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు

ప్రణాళికాబద్ధంగా కాలువల్లో ఆక్రమణల తొలగింపు
- మంత్రి నారాయణ స్పష్టీకరణ
9

వచ్చే జూన్‌కి అందుబాటులోకి గన్నవరం కొత్త టెర్మినల్
- ఎంపి కేశినేని శివనాథ్ వెల్లడి
10

# ఎకో.. నారాయణ!



- దివ్యమైన పచ్చదనం.. దైవంతో సమానం
- పవిత్ర పుణ్యక్షేత్రంలో పచ్చదనం విస్తరించాలి
- తిరుమల గిరులపై మరింత దట్టమైన అడవి
- విస్తరణకు ప్రత్యేక ప్రణాళిక అనుసరించండి
- గోవింద నామస్మరణ ఒక్కటే వినిపించాలి
- వీఐపీల సంస్కృతిని పెంచిపోషించొద్దు
- ఆలయ పవిత్రత పరిరక్షణ బాధ్యత అందరిదీ..
- ప్రసాదాలలో శుచి శుభ్రతే నిజమైన ఆధ్యాత్మికత
- అనవసర వ్యయంతో అట్టహాసాలు చేయొద్దు
- ఆధ్యాత్మిక సౌరభాలతో మనసు పులకించాలి
- దేవదేవుడిని చూశామన్న అనుభూతి చాలు..
- టీటీడీకి ముఖ్యమంత్రి చంద్రబాబు దిశానిర్దేశం

2 లో

## ఉపేక్షించొద్దు!

- ఉచిత ఇసుక అసత్య ప్రచారంపై సీఎం సీరియస్
- కఠిన చర్యలకు వెనకాడొద్దని గనుల శాఖకు ఆదేశం

3 లో

## ప్రక్షాళన మొదలైంది!

- తితిదేలో భక్తుల మనోభీష్టం మేరకు అత్యుత్తమ సేవలు
- ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టీకరణ
- రూ.13.4 కోట్లతో నిర్మించిన వకుళమాత వంటశాల ప్రారభం

3 లో




## పొలిటికల్ పెన్‌కౌంటర్



పాపాలను కప్పిపుచ్చడానికి వైసీపీ జగను ప్రయోగాలు చేస్తూనే ఉన్నాడు. విషపుత్రిక సాక్షిలోను, సోషల్ మీడియా 'ఎక్స్'లోనూ అదేపనిగా అసత్యాలు ప్రచారం చేస్తూనే ఉన్నాడు. కల్తీ నెయ్యిపై సిట్‌ను ఆపేశారని ప్రచారం చేస్తున్నాడే తప్ప, అంతకుమించి స్వతంత్ర సిట్‌కు కోర్టు ఆదేశించిందన్న విషయంపై నోరు విప్పకపోవడం విడ్డూరం.

కిందపడిన మీద మాట
మానవేంది.. జగనా!
అబద్ధాలు చెప్పినంత
కాలం నిను క్షమించునా!?

దేవుడికే శఠగోపం
పెట్టినట్టి ఘనాపాఠి..!
న్యాయమూర్తి మాటలనే
ఏమార్చుట ఏపాటి!?

'ఎక్స్'పైన సాక్షిలోన
బరానీల కబుర్లు?
వక్రీకరణకు తమరే
కేరాఫుల బపూన్లు!!

లెక్కపెట్ట లేదు కదా..
సిట్టైనా.. మీ తప్పులు..!
స్వతంత్ర సిట్టు తవ్వగలదు
మహా దుష్ట పాపాలు!?

-మహాదేవ

## దుర్గగుడిలో మంత్రి ఆనం ఆకస్మిక పర్యటన

- క్యూలైన్లలో భక్తులకు కల్పిస్తున్న సదుపాయాలపై ఆరా
- నేటి నుంచి క్యూలైన్‌లో పాలు, మజ్జిగ పంపిణీ
- ప్రతిరోజూ ఫీడ్‌బ్యాక్ తీసుకోవాలని ఆదేశం

6



## విశ్వవిద్యాలయం కేంద్రంగా జగన్‌రెడ్డి బామ్మర్ది అక్రమాలు

- వైవీయూను రాజకీయ కేంద్రంగా మార్చి అనైతిక కార్యక్రమాలు
- నిబంధనలకు విరుద్ధంగా అవుట్ సోర్సింగ్, బోధనేతర ఉద్యోగాలు
- విచారణ జరిపించి చర్యలు తీసుకోవాలని ఏఐవైఎఫ్ ప్రతినిధుల వినతి
- వినతులు స్వీకరించిన మంత్రి మండిపల్లి, పల్లా శ్రీనివాసరావు

- వివరాలు 4 లో..

## శాప్ కార్యకలాపాలన్నీ ప్రజల్లోకి వెళ్లాలి



- ఎప్పటికప్పుడు క్రీడాకారులకు అప్డేట్స్ ఇవ్వాలి
- పనితీరు పారదర్శకంగా ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలి
- అధికారులకు శాప్ ఛైర్మన్ రవినాయుడు సూచన

8

## పర్యాటక రంగాన్ని పరుగులు పెట్టిస్తా



ఏపీ టీడీసీ నూతన ఛైర్మన్ డాక్టర్ నూకసాని బాలాజీ

8

## రివర్స్ టెండరింగ్ పేరుతో నెయ్యి నాణ్యతను భ్రష్టు పట్టించారు

- సిండికేట్‌తో రూ.250 కోట్ల కమీషన్లు నొక్కారు
- పాల ధర పెరుగుతుంటే నెయ్యి ధర ఎలా తగ్గుతుంది?
- టీడీపీ అధికార ప్రతినిధి నీలాయపాలెం విజయ్‌కుమార్

10

## ఆర్టీసీ ఆదాయం పెంచుతాం

- కార్గో సర్వీస్‌ను మరింత విస్తరిస్తాం
- ఆర్టీసీ నూతన ఛైర్మన్ కొనకళ్ళ నారాయణరావు ఉద్ఘాటన
- అట్టహాసంగా బాధ్యతల స్వీకరణ

5



## పారిశ్రామికాభివృద్ధికి చర్యలు

- బాధ్యతల స్వీకరణ అనంతరం ఏపీఐఐసీ నూతన ఛైర్మన్ మంతెన
- మంత్రులు, నేతల అభినందనలు

7



## మార్క్‌ఫెడ్ అభివృద్ధికి కృషిచేస్తా

- ఈ పదవి ఇచ్చిన సీఎం చంద్రబాబుకు రుణపడి ఉంటా
- సంస్థ నూతన ఛైర్మన్ కర్రోతు బంగార్రాజు

7



## పోర్టుల అభివృద్ధితో మరిన్ని పెట్టుబడులు రప్పిస్తా

ఏపీ మారిటైం బోర్డు నూతన ఛైర్మన్ దామచర్ల సత్య

8



చైతన్యరథం

# ఎకో.. నారాయణ!

- దివ్యమైన పచ్చదనం.. దైవంతో సమానం
- పవిత్ర పుణ్యక్షేత్రంలో పచ్చదనం విస్తరించాలి
- తిరుమల గిరులపై మరింత దట్టమైన అడవి
- విస్తరణకు ప్రత్యేక ప్రణాళిక అనుసరించండి
- గోవింద నామస్మరణ ఒక్కటే వినిపించాలి
- వీఐపీల సంస్కృతిని పెంచిపోషించొద్దు
- ఆలయ పవిత్రత పరిరక్షణ బాధ్యత అందరిదీ..
- ప్రసాదాలలో శుచి శుభ్రతే నిజమైన ఆధ్యాత్మికత
- అనవసర వ్యయంతో అట్టహాసాలు చేయొద్దు
- ఆధ్యాత్మిక సౌరభాలతో మనసు పులకించాలి
- దేవదేవుడిని చూశామన్న అనుభూతి చాలు..
- టీటీడీకి ముఖ్యమంత్రి చంద్రబాబు దిశానిర్దేశం



అమరావతి (చైతన్య రథం): అత్యంత పవిత్రమైన తిరుమల గిరులపై అటవీ పరిరక్షణ ఒక ఉద్యమంలా సాగాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పిలుపునిచ్చారు. గత ప్రభుత్వం ఈ దిశగా దృష్టిపెట్టక పోవడంతో.. తిరుమల గిరులపై పర్యావరణ శోభ మృగ్యమైనట్టుందని చంద్రబాబు అన్నారు. గిరులపై అటవీ ప్రాంతాన్ని 72నుంచి 80శాతంపైగా పెంచాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలిచ్చారు. అటవీ సంరక్షణతోపాటు విస్తరణ కోసం వచ్చే 5 ఏళ్లకు ఒక ప్రణాళికను సిద్ధం చేసుకుని పనిచేయాలని ముఖ్యమంత్రి సూచించారు. శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాల నేపథ్యంలో రెండురోజుల తిరుమల పర్యటనకు వెళ్లిన సీఎం చంద్రబాబు..శనివారం పద్మావతీ అతిథి గృహంలో తితిదే అధికారులతో సమావేశమయ్యారు. దేవాదాయ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, తితిదే ఈవో శ్యామలరావు, అదనపు ఈవో, ఇతర విభాగాల అధికారులతో వివిధ అంశాలపై సమీక్ష నిర్వహించిన అనంతరం.. దేవాలయ పవిత్రతను కాపాడే విషయంలో స్పష్టమైన ఆదేశాలిచ్చారు. తిరుమల పవిత్రత, నమ్మకం కాపాడేలా ప్రతిఒక్కరూ మసలుకోవాలని, కొండపై గోవింద నామం తప్ప మరో స్మరణ వినిపించకూడదన్నారు. ఆలయ ప్రశాంతతకు ఎక్కడా భంగం వాటిల్లకూడదని, ఏవిషయంలోనూ రాజీ పడొద్దన్నారు. నిత్యం లక్షలాది భక్తులు వెంకన్న దర్శనాలకు వస్తోన్న నేపథ్యంలో.. భవిష్యత్ నీటి అవసరాలకు తగ్గట్లు నీటి లభ్యత ఉండేలా చూసుకోవాలని,అందుకు ముందస్తు ప్రణాళిక అవసరమని ముఖ్యమంత్రి స్పష్టమైన ఆదేశాలిచ్చారు. తిరుమల గిరులపై బయో డైవర్సిటీ పరిరక్షణకు తీసుకుంటున్న చర్యలను అధికారుల నుంచి అడిగి తెలుసుకున్న చంద్రబాబు, టీటీడీ సేవలపై భక్తులనుంచి స్పందన తీసుకునే విధానంపైనా ఆరాతీశారు. వచ్చిన ప్రతి భక్తుడు తమ అనుభవాలపై అభిప్రాయాలు చెప్పే అవకాశం కల్పించాలని సూచిస్తూనే.. భక్తుల సూచనలు, సలహాల ఆధారంగా సేవలపై తితిదే యంత్రాంగం పనిచేయాలని సూచించారు. ఒక్క తితిదేలోనే కాకుండా అన్ని దేవాలయాల్లో భక్తుల అభిప్రాయాలు తీసుకునే విధానం తీసుకురావాలని మంత్రి ఆనం రాంనారాయణ రెడ్డికి సూచించారు. లడ్డూ ప్రసాదం, అన్న ప్రసాదం నాణ్యత పెరిగిందని భక్తులు చెప్తున్నారంటూనే.. ఎల్లప్పుడూ ఇదే మాట వినిపించేలా తితిదే జాగ్రత్తలు తీసుకోవాలని, ఉన్న పరిస్థితులు మరింత మెరుగుపడాలని జాగ్రత్తలు చెప్పారు.

ప్రసాదాల తయారీలో వాడేపదార్థాల నాణ్యత బాగుండేలా చూసుకోవాలని చెప్తూనే.. అత్యుత్తమ పదార్థాలు మాత్రమే వాడాలని సీఎం చంద్రబాబు స్పష్టమైన ఆదేశాలిచ్చారు. తిరుమలలో వీఐపీ సంస్కృతి తగ్గాలని, ప్రముఖులు వచ్చినప్పుడు హడావుడి కనిపించకూడదన్నారు. సింపుల్‌గా, ఆధ్యాత్మిక ఉట్టిపడేలా అలంకరణ ఉండాలని, ఆర్భాటం, అనవసరవ్యయాలకు పోవద్దని చంద్రబాబు సూచించారు. భక్తులపట్ల గౌరవం, మన్ననతో తితిదే సిబ్బంది వ్యవహరించాలని, దేశ విదేశాలనుంచి వచ్చేవారిని గౌరవించుకోవాలని సూచించారు. దురుసు ప్రవర్తన ఎక్కడా ఉండకూడదంటూనే, భక్తులు సంతృప్తితో, ఆధ్యాత్మిక అనుభూతితో కొండనుంచి తిరిగి వెళ్లేలా తితిదే సిబ్బంది వ్యవహరించాలన్నారు. తిరుమల పేరు తలిస్తే.... ఏడుకొండల వాడి వైభవం, ఆధ్యాత్మికత మాత్రమే గుర్తుకొచ్చేలా ఆలయఆవరణను ఆవిష్కరించే బాధ్యత తిరుమల యంత్రాంగానిదేనని చంద్రబాబు స్పష్టమైన ఆదేశాలిచ్చారు. స్విమ్స్ సేవలు మెరుగుపర్చాలని అంటూనే... 'ఇదొక ప్రత్యేకమైన ఆధ్యాత్మిక క్షేత్రం. తిరుమల పవిత్రత కాపాడడం, ఆధ్యాత్మికత విషయంలో ప్రతి ఒక్కరు బాధ్యతగా వ్యవహరించడం అందరి బాధ్యత' అని ముఖ్యమంత్రి చంద్రబాబు సూచించారు. ప్రముఖ ఆధ్యాత్మిక సంస్థల సహకారంతో శ్రీవారి సేవ(స్వచ్ఛంద సేవను) మరింత బలోపేతం చేయాలని, తద్వారా భక్తులకు సేవకుల ద్వారా చక్కటి సేవలు అందించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆకాంక్షించారు.

# అట్టుంటది.. చంద్రన్నతో!

- మానవత్వం చాటుకున్న మనసున్న సీఎం
- అభిమానిని ఆదరించి.. సాయం చేసిన చంద్రబాబు



రేణిగుంట (చైతన్యరథం): పార్టీ కార్యకర్తలకు ప్రాణం పెట్టే సీఎం చంద్రబాబు.. రేణిగుంట విమానాశ్రయంలో మరోసారి మానవత్వం చాటుకున్నారు. తిరుమల పర్యటన ముగించుకుని రేణిగుంట విమానాశ్రయం నుంచి బయలుదేరిన సీఎం చంద్రబాబు.. అక్కడ ఎదురు చూస్తున్న అభిమానిని కలిసి చిరకాల ఆకాంక్షను నెరవేర్చారు. 'నేనున్నానని భరోసా' నిస్తూ.. అతని ఆరోగ్యం మెరుగుదలకు ఐదులక్షల తక్షణ సాయం ప్రభుత్వం తరపున అందించి.. అభిమానులపట్ల తన ఆదరణను చూపించారు. తమ నాయకుడితో ఫోటో దిగాలని ఎప్పటి నుండో అనుకుంటున్న అభిమాని కోరికను తీర్చారు. అంతేకాదు తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్న అభిమాని వైద్య ఖర్చులకు ఆర్థిక సాయం అందించారు. వివరాల్లోకి వెళితే... రేణిగుంటకు చెందిన పసుపులేటి సురేంద్రబాబు(30) మానసిక దివ్యాంగుడిగా జన్మించారు. దీనికితోడు ఇటీవల లివర్ క్యాన్సర్ తోడైంది. సురేంద్రబాబుకు చంద్రబాబు అంటే చిన్నతనంనుంచే అంతులేని అభిమానం... అమితమైన ప్రేమ. తాను ఎంతో ఇష్టపడే నాయకుడైన చంద్రబాబుతో చనిపోయే లోపు ఒక్క ఫోటోనైనా దిగాలన్నది సురేంద్రబాబు వాంఛ. ఈ విషయం చంద్రబాబుకు తెలిసింది. బ్రహ్మోత్సవాల సందర్భంగా తిరుమల పర్యటన ముగించుకున్న చంద్రబాబు.. రేణిగుంట ఎయిర్‌పోర్టుకు పిలిపించుకుని సురేంద్రబాబుతో ప్రత్యేకంగా మాట్లాడి ఫోటో దిగారు. క్యాన్సర్ తో బాధపడుతున్నందున వైద్య ఖర్చులకు రూ.5 లక్షలను ప్రభుత్వం తరపున సాయం అందించారు. భయపడొద్దని, అన్ని విధాలా అండగా ఉంటానని సురేంద్రబాబుకు సీఎం చంద్రబాబు భరోసా ఇచ్చారు. తన అభిమాన నేత ఆప్యాయతతో పలకరించడంతో సురేంద్రబాబు ఎంతో సంతోషించాడు.

# ముగిసిన సీఎం తిరుమల పర్యటన

**ఘనంగా వీడ్కోలు పలికిన స్థానికులు**



రేణిగుంట(చైతన్యరథం): శ్రీవారి వార్షిక సాలకట్ల బ్రహ్మోత్సవాల్లో పాల్గొనేందుకు వచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబు రెండు రోజుల తిరుమల పర్యటన శనివారం మధ్యాహ్నం ముగిసింది. బ్రహ్మోత్సవాల్లోభాగంగా రాష్ట్రప్రభుత్వం తరపున శ్రీవారికి పట్టువస్త్రాలు సమర్పించి, వకుళమాత కొత్త సెంట్రల్ కిచెన్ సెంటర్ ప్రారంభించిన సీఎం, తిరుపతి జిల్లా పర్యటన ముగించుకుని ఉదయం 11.53 గం.లకు రేణిగుంట విమానాశ్రయం నుండి తిరుగు ప్రయాణమయ్యారు.ముఖ్యమంత్రి చంద్రబాబుకు ప్రజాప్రతినిధులు, పార్టీ నేతలు, అధికార్లు సాదర వీడ్కోలు పలికారు. కేంద్ర పౌర విమానయాన మంత్రి కింజరపు రామ్మోహన్ నాయుడు, అనంతపురం రేంజ్‌డీఐజీ షిమోషి బాచ్‌పాయ్, జిల్లా కలెక్టర్ ఎస్.వెంకటేశ్వర్, ఎస్పీ సుబ్బరాయుడు, జాయింట్ కలెక్టర్ శుభంబన్సల్, మున్సిపల్ కమిషనర్ ఎన్ మౌర్య,డిఆర్‌ఓ పెంచల్ కిషోర్,ఎమ్మెల్యేలు భానుప్రకాష్,థామస్, ఎన్.అమర్నాథ్‌రెడ్డి, మురళీమోహన్, ఆరణి శ్రీనివాసులు, బొజ్జల సుధీర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ, అధికారులు, ప్రజా ప్రతినిధులు వీడ్కోలు పలికిన వారిలో ఉన్నారు. ముఖ్యమంత్రికి విమానాశ్రయం వెలుపల కార్యకర్తలు, అభిమానులు హర్షధ్వానాలు పలికారు. అందరినీ ముఖ్యమంత్రి ఆప్యాయంగా పలకరిస్తూ ప్రజల నుంచి అర్జీలు తీసుకుని అధికారులకు సూచనలు చేశారు.





చైతన్యరథం





# ప్రక్షాళన మొదలైంది!

- తితిదేలో భక్తుల మనోభీష్టం మేరకు అత్యుత్తమ సేవలు
- ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టీకరణ
- రూ.13.4 కోట్లతో నిర్మించిన వకుళమాత వంటశాల ప్రారభం

తిరుమల (చైతన్య రథం): శ్రీవారి ప్రసాదం నాణ్యత విషయంలో రాజీపడబోమని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు స్పష్టంచేశారు. గతంలో ప్రసాదం బాగోలేదని చాలాసార్లు భక్తులు ఆందోళన చేస్తే.. నాటి పాలకులు పట్టించుకోలేదన్నారు. ప్రస్తుతం పూర్తి ప్రక్షాళన చేపట్టామని... ఎప్పటికప్పుడు భక్తులఅభిప్రాయాలు తీసుకుంటామన్నారు. తిరుమలలో రూ.13.4కోట్లతో నిర్మించిన వకుళామాత వంటశాలను సీఎం చంద్ర బాబు శనివారం ప్రారంభించారు. అనంతరం మాట్లా డుతూ... "వకుళామాత కేంద్రీయ వంటశాలను ప్రారం భించడం ఆనందంగా ఉంది. 1.25లక్షల మందికి అన్నప్రసాదాన్ని ఈ వంటశాల ద్వారా అందించవచ్చు. 18వేల మందికి అరగంటలో ఒక రకం వంటకాన్ని ఈ కిచెన్ ద్వారా అందించవచ్చు. వెంగ మాంబ, అక్షయ, వకుళమాత వంటశాలలతో 3 లక్షల మందికి అన్న ప్రసాదం అందించవచ్చు. శ్రీవారి దర్శనానికి వచ్చే భక్తులకు మెరుగైన సేవలందించేలా ఆధునిక కిచెన్‌లు ఏర్పాటు చేశాం. శ్రీవారి ప్రసాదాల నాణ్యతలో రాజీ పడేది లేదు. ముడిసరుకుల నుంచి ప్రసాదం బయటకు వచ్చేవరకు అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నాం. వెంకటే శ్వరస్వామి లడ్డు ప్రపంచంలో ఎవరూ ఎక్కడా తయా రు చేయలేకపోయారు... దీనికి పేటెంట్ కూడా ఉంది. పవిత్రమైన శ్రీవారి లడ్డు, జిలేబీ, మైసూర్‌పాక్, వడకు ప్రత్యేకత ఉంది' అని ముఖ్యమంత్రి అన్నారు.





## భక్తుల మనోభీష్టం మేరకు సేవలు

'టీటీడీలో ప్రక్షాళన ప్రారంభించాం... రాబోయే రోజుల్లో భక్తులనుంచి అభిప్రాయం తీసుకుంటాం. గ్రీనరీ ప్రస్తుతం 72శాతం ఉంది...దీన్ని 90శాతా నికి తీసుకెళ్లే అవకాశం ఉంది. బయోడైవర్సిటీకి చర్యలు తీసుకోవడంతోపాటు ప్రశాంత వాతావర ణాన్ని కల్పిం చేందుకు చర్యలు తీసుకుంటాం. భక్తులకు దివ్యక్షేత్రంగా తిరుమల ఎప్పుడూ ఉంటుంది. భక్తుల మనోభావాలకు,సాంప్రదాయాల కు అనుగుణంగా తిరుమలలో ప్రసాదం ఉంటుంది. శ్రీవారి సేవకులకు కూడా కెపాసిటీ బిల్డింగ్ చేస్తాం. తిరుమలలో మళ్లీ పూర్వవైభవం తీసుకొస్తాం. దివ్యక్షేత్రం పవిత్రతకు భంగం కలగకుండా అవసరమైన అన్నిచర్యలు తీసు కోవాలని ప్రభుత్వం నుండి టీటీడీ అధికారులకు స్పష్టమైన ఆదేశాలిచ్చాం. లడ్డు ప్రసాదంతోపాటు, అన్నప్రసాదం, ఇతర ప్రసాదాల్లో రాబోయే రోజుల్లో పరీక్షలు ఉంటాయి. నేను నిద్ర లేచిన సమయంలోనైనా, నాకు కష్టం వచ్చిన ప్రతి సారి వెంకటేశ్వరున్ని తలచుకుంటాను. తిరుమల కొండపై పని చేసేవారు, కొండకు వచ్చేవారు పవిత్రం గా ఉండాలి. ప్రపంచంలో ఉండే హిందువుల మనో భావాలకు ఈ తిరుమల కేంద్ర బిందువు. ఆ ఎకో సిస్టం కాపాడతాం. ఎన్టీఆర్ హయాంలో అన్నదానం ప్రారంభమైంది. ఏ ప్రాంతంలో లేనివిధంగా ఒక దేవు డి సన్నిధిలో అన్నదానం జరుగుతోంది. నాడు రెండు మూడు వేల మందితో ప్రారంభమై నేడు 3 లక్షల మందికి అన్నదానం జరుగుతోంది. అన్నదానం, ప్రాణ దానం కార్యక్రమాలను మరింత స్ట్రీమ్‌లైన్ చేస్తాం. క్యూ మేనేజ్‌మెంట్ కూడా సరిగా చేపట్టాలని అధికారు లకు ఆదేశాలు ఇచ్చాం. పరిశుభ్రత, ప్రసాదం నాణ్యత, మేనేజ్‌మెంట్‌లో కూడా మార్పు వచ్చింది. దీంతో భక్తు లు హర్షిస్తున్నారు' అని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు.






# ఉపేక్షించొద్దు!

- ఉచిత ఇసుక అసత్య ప్రచారంపై సీఎం సీరియస్
- కఠిన చర్యలకు వెనకాడొద్దని గనుల శాఖకు ఆదేశం

అమరావతి (చైతన్య రథం): రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తోన్న ఉచిత ఇసుక విధానానికి తూట్లు పొడిచేలా సోషల్ మీడియాలో సాగిస్తోన్న అసత్య ప్రచారాన్ని తిప్పికొట్టాలని ముఖ్యమంత్రి చంద్రబాబు గనుల శాఖ అధికారులను ఆదేశించారు. ఉచిత ఇసుకపై సోషల్ మీడియా వేదికగా జరుగుతున్న అసత్య ప్రచారంపై ముఖ్యమంత్రి చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ విషయంలో కఠిన చర్యలకు వెనుకాడవద్దని గనుల శాఖ ముఖ్యకార్యదర్శి ముఖేశ్ కుమార్ మీనాకు ఆదేశాలు జారీ చేశారు. ప్రభుత్వ ప్రతిష్టను దెబ్బతీసేలా జరుగుతున్న ప్రచారంపై సీఎం ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజలను తప్పుదారి పట్టించేలా సాగుతున్న సామాజిక మాధ్యమ ప్రచారానికి అడ్డుకట్ట వేయాలని మీనాను ఆదేశించారు. ఉద్దేశ పూర్వకంగా ఉచిత ఇసుకపై ప్రజల్లో అనుమానాలు రేకెత్తేలా దుష్ప్రచారం చేస్తున్నారని సీఎం ధ్వజమెత్తారు. కలెక్టర్లు, ఎస్పీలకు తగిన ఆదేశాలు జారీ చేసి, ఈ తరహా వ్యవహారాలపట్ల కఠినంగా వ్యవహరించాలన్నారు. ప్రభుత్వం నిజాయితీగా అమలు చేస్తున్న ఇసుక విధానంపై జిల్లాస్థాయిలో నిజానిజాలు వెలికితీసి, బాధ్యులు ఎంతటి వారైనా ఉపేక్షించవద్దని గనులశాఖ ముఖ్యకార్యదర్శికి సీఎం స్పష్టమైన ఆదేశాలిచ్చారు.

## విశ్వవిద్యాలయం కేంద్రంగా

# జగన్‌రెడ్డి బామ్మర్ది అక్రమాలు

- వైవీయూను రాజకీయ కేంద్రంగా మార్చి అనైతిక కార్యక్రమాలు
- నిబంధనలకు విరుద్ధంగా అవుట్ సోర్సింగ్, బోధనేతర ఉద్యోగాలు
- విచారణ జరిపించి చర్యలు తీసుకోవాలని ఏఐవైఎఫ్ ప్రతినిధుల వినతి
- వై.పాలెంలో వైసీపీతో అంటకాగిన నేతలకు ప్రోత్సాహంపై ఫిర్యాదు
- పనులు చేయకుండానే లక్షలు కొట్టేసిన గుంతకల్లు వైసీపీ నాయకుడు
- సమస్యలపై ప్రజావినతుల కార్యక్రమానికి క్యూకట్టిన అర్జీదారులు
- వినతులు స్వీకరించిన మంత్రి మండిపల్లి, పల్లా శ్రీనివాసరావు



మంగళగిరి(చైతన్యరథం): గత ప్రభుత్వంలో జగన్‌రెడ్డి, కడప ఎంపీ అవినాష్‌రెడ్డి బావమరిది, వైవీయూ ప్రొఫెసర్, ఈసీ సురేంద్రనాథ్‌రెడ్డి యోగివేమన విశ్వవిద్యాలయాన్ని తన చెప్పుచేతల్లో పెట్టుకుని రాజకీయ కేంద్రంగా మార్చాడు..విశ్వవిద్యాలయంలో వైసీపీకి అనుకూలమైన వ్యక్తులను నియమించుకుని అక్రమాలకు తెరలేపి అనైతిక కార్యక్రమాలకు పాల్పడ్డాడు..గత ప్రభుత్వం అండతో వారి అరాచకాలకు అడ్డు లేకుండా పోయింది. నిబంధనలను తుంగలో తొక్కి అవుట్ సోర్సింగ్, కాంట్రాక్ట్, దినసరి వేతన, ఇతర బోధనేతర ఉద్యోగాల్లో రిజర్వేషన్ పాటించకుండా నియామకాలు జరిపించి అవకతవకలకు పాల్పడ్డారు...విచారించి చర్యలు తీసుకోవాలని అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) రాష్ట్ర కార్యదర్శి వి.గంగా సురేష్, విద్యార్థి సంఘ ప్రతినిధులు మంగళగిరి టీడీపీ కేంద్ర కార్యాలయంలో ప్రజా వినతుల కార్యక్రమంలో ఫిర్యాదు చేశాడు. విశ్వవిద్యాలయాలను రాజకీయాలకు అతీతంగా పనిచేసే లా చర్యలు తీసుకోవాలని కోరారు. వినతిని స్వీకరించిన మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, శ్రీరామ్ చిన్నబాబులు సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని విద్యార్థి సంఘ సభ్యులకు హామీ ఇచ్చారు.

- వైసీపీతో అంటకాగి ఆ పార్టీ కోసం పోస్టల్ ఓట్లను కూడా వేయించిన అధికారులను వెనకేసుకురావడం, టీడీపీ అధినేత చంద్రబాబు యర్రగొండపాలెం పర్యటనకు వచ్చినప్పు డు ఆయనపై రాళ్లు వేయించిన వారిని నేడు నెత్తిన పెట్టుకోవడం వల్ల నియోజకవర్గంలో టీడీపీ క్యాడర్ పూర్తిగా నష్టపోతుందని దీన్ని పార్టీ పెద్దలు పరిశీలించి చర్యలు తీసుకోవాలని నియోజకవర్గ టీడీపీ నేతలు ఫిర్యాదు చేశారు.
- వైసీపీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ పి.జయరామరెడ్డి పనులు చేయకుండా లక్షల్లో డబ్బులు దోచుకున్నాడని అనంతపురం జిల్లా గుంతకల్లు మండలం నెలిగాంట్ గ్రామానికి చెందిన ఎస్.శ్రీనివాసులు ఫిర్యాదు చేశాడు. తాగునీటి బోర్లు వేయకుండా, ట్యాంకర్లతో నీటిని సరఫరా చేయకుండా చేసినట్లు చూపించి డబ్బులు మింగారని విచారించి చర్యలు తీసుకోవాలని వినతిపత్రం అందజేశాడు.
- తాము ఉపాధి కోసం ఊరు విడిచి వలస వెళ్లాం. తిరిగి వచ్చేసరికి తమ తండ్రి తమకు ఇంటి కోసం ఇచ్చిన స్థలాన్ని కబ్జా చేశారు. తమ స్థలాన్ని విడిపించి న్యాయం చేయాలని కృష్ణా జిల్లా ఉంగుటూరు మండలం మధిరపాడు గ్రామానికి చెందిన దొరగుడి ప్రభుదాసు గోదు వెళ్లబోసుకున్నాడు.
- తహసీల్దారు, వీఆర్వోలు ఎటువంటి విచారణ జరపకుండాపై అధికారులకు తప్పుడు నివేదికలు ఇచ్చి తమకు అన్యాయం చేశారు. సర్వే నెంబర్లు మార్చి మోసం చేశారు. తప్పుడు పనులు చేస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని చిత్తూరు జిల్లా వీకోట మండలం మద్దిరాళ్ల గ్రామానికి చెందిన నారాయణస్వామి కోరాడు.
- శంకర పెద్దన్న అనే వ్యక్తి తన భూమికి ప్రభుత్వ సర్వేయర్‌తో సర్వే చేయించి రాళ్లు పాతిస్తామని చెప్పడంతో రూ.40,000 ఇచ్చామని.. తీరా చూస్తే దొంగ సర్వే చేసి దొంగ పత్రాలు ఇచాడని అనంతపురం మండలం సంగమేశ్వర కాలనీకి చెందిన చింతా నారా యణ ఫిర్యాదు చేశారు. తమకు డబ్బులు ఇప్పించి న్యాయం చేయాలని వేడుకున్నాడు.
- 2011లో ప్రభుత్వం ద్వారా పట్టా పొంది ఇప్పటికీ తమ స్వాధీనంలో ఉన్న భూమిని తమదంటూ ఉయ్యాలవాడ గ్రామానికి చెందిన సురేష్ బెదిరిస్తున్నాడని తమకు న్యాయం చేయాలని కర్నూలు జిల్లా ఓర్వకల్లు మండలం లద్దిపల్లె గ్రామానికి చెందిన మాల వరాదమ్మ విజ్ఞప్తి చేసింది.
- తన భర్త చనిపోయాడని..ఆయన పేరున మంజూరైన ఇంటి స్థలాన్ని తన పేరు మీద మార్చమంటే వీఆర్వో బట్టు బాలశౌరి రూ.లక్ష లంచం డిమాండ్ చేస్తున్నాడని గుంటూరు జిల్లా చుందూరు మండలం దుండిపాలెం గ్రామానికి చెందిన గుమ్మడి సుశీలమ్మ ఫిర్యాదు చేసింది. తనకు న్యాయం చేయాలని వేడుకుంది.
- కోర్టు ఆర్డర్ ఇచ్చినా కూడా అధికారులు తన ప్లాట్ ఎక్కడ ఉందో చూపించకుండా తహసీల్దారు కార్యాలయ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని నంద్యాల జిల్లా నంది కొట్కూరుకు చెందిన వైజుల్లా నేతల ముందు వాపోయాడు.
- పుంగనూరు గొడవల్లో తాను టీడీపీ కార్యకర్తనని గత ప్రభుత్వంలో అక్రమ కేసులు బనాయించారని పుంగనూరుకు చెందిన ఎం.నాగరాజు తెలిపాడు. అదే సమయంలో తన భార్యను ఆసుపత్రిలో చేర్పించగా ఆపరేషన్ సక్రమంగా చేయకపోవడంతో ఉన్న చూపు కూడా పోయిందని, తన భార్యకు మళ్లీ ఆపరేషన్ చేయించి ఆర్థిక సాయం చేసి ఆదుకోవాలని విన్నవించారు.
- మీర్జాపురం ఉపాధి హామీ పథకం ఫీల్డ్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న బొమ్మనబోయిన విమలాదేవి అవకతవకలకు పాల్పడి రూ.6,35,969 స్వాహా చేసిందని, ఆ నగదును రికవరీ చేసి కూలీలకు అందచేయాలని నూజివీడు మండలం మీర్జాపురం పంచాయతీ కండ్రిక గొల్లగూడెం గ్రామానికి చెందిన పలువురు ఉపాధి కూలీలు అర్జీ ఇచ్చారు.
- గత ప్రభుత్వంలో వైసీపీ నేతల ఒత్తిడి మేరకు తహసీల్దార్ సుమతి తమకు ఎటువంటి నోటీసులు ఇవ్వకుండా 1బీ అడంగల్‌ను తొలగించి తమ భూమిని అరుణమ్మ భర్త ఎర్రి స్వామి పేరుపైకి మార్చి అన్యాయం చేశారని అనంతపురం జిల్లా బెళుగుప్ప మండలం గంగవరం గ్రామానికి చెందిన చింబిలి శ్రీకాంత్ వాపోయారు.
- భూమి తమదే అని కోర్టు ఆర్డర్ ఇచ్చినా వైసీపీ నేతల అండతో తమను భూమిలోకి వెళ్లనివ్వడం లేదని, పోలీసులకు ఫిర్యాదు చేసినా పట్టించు కోవడం లేదని గురజాలకు చెందిన ఉన్నం నాగేశ్వరరావు నేతల ముందు వాపోయారు.
- ఏపీ వివిధ ప్రతిభావంతులు, వయోవృద్ధుల సహాయ సంస్థ ఉద్యోగుల పదవీ విరమణ వయసు 60 నుంచి 62 ఏళ్లకు పెంచాలని పి.గురయ్య అర్జీ ఇచ్చారు.
- దివ్యాంగ పింఛన్లు, నూతన రేషన్ కార్డులు, చదువు కోసం ఆర్థిక సాయం, కారుణ్య నియామకాలు, సాంఘిక సంక్షేమ హాస్టళ్ల ఏర్పాటు, గ్రామాల్లో మౌలిక వసతులు, ఉద్యోగా లు, కమ్యూనిటీ భవనాలు, పెండింగ్ బిల్లులు తదితర సమస్యలపై వచ్చిన అర్జీలను స్వీకరించి పరిష్కరించేందుకు చర్యలు తీసుకున్నారు.





### బాధ్యతలు స్వీకరించిన సుబ్బారెడ్డి

విజయవాడ (చైతన్య రథం): ఏపీ సీడ్స్ కార్పొరేషన్ చైర్మన్‌గా మన్నే సుబ్బారెడ్డి శని వారం బాధ్యతలు స్వీకరించారు. విజయవాడ లోని సంస్థ కార్యాలయంలో మంత్రులు, తెలుగుదేశం పార్టీ నాయకులు, అధికారులు, అభిమానుల సమక్షంలో ముహూర్త సమయానికి దస్త్రంపై సంతకం చేసి బాధ్యతలు స్వీకరించారు. బాధ్యతలు స్వీకరించిన మన్నే సుబ్బారెడ్డికి రాష్ట్ర రోడ్లు మరియు భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి పుష్పగుచ్ఛం అందించి అభినందనలు తెలిపారు.



# ఆర్టీసీ ఆదాయం పెంచుతాం

- ఇది వ్యాపార సంస్థ కాదు, ప్రజా సంస్థ
- మరింత బలోపేతం చేసి ప్రజలకు మెరుగైన రవాణా సేవలు అందిస్తాం
- కార్గో సర్వీస్‌ను మరింత విస్తరిస్తాం
- ఆర్టీసీ నూతన చైర్మన్ కొనకళ్ళ నారాయణరావు ఉద్ఘాటన
- అట్టహాసంగా బాధ్యతల స్వీకరణ



విజయవాడ(చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (ఏపీ ఆర్టీసీ)ను మరింత బలోపేతం చేసి ప్రయాణికులకు మెరుగైన రవాణా సేవలు అందిస్తామని సంస్థ నూతన చైర్మన్ కొనకళ్ల నారాయణ అన్నారు. ఆర్టీసీ చైర్మన్‌గా కొనకళ్ళ నారాయణరావు శనివారం విజయవాడలోని ఆర్టీసీ హౌస్‌లో బాధ్యతలు స్వీకరించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ ప్రజలను సురక్షితంగా, సౌకర్యంగా గమ్యాలకు చేర్చే ఏకైక రవాణా సాధనం ఏపీఎస్ ఆర్టీసీ అన్నారు. ఆర్టీసీకి నష్టం వచ్చినా, ప్రజలపై టికెట్ భారం వేయకుండా ఆ నష్టాన్ని ప్రభుత్వమే భరిస్తుందన్నారు. పేదవారికి, మధ్య తరగతివారికి ఆర్టీసీని అందుబాటులో ఉంచుతూ సౌకర్యవంతంగా, సౌలభ్యంగా ప్రయాణించేలా అన్ని చర్యలు ఆర్టీసీ తీసుకుంటుందన్నారు. ఇతర సంస్థలతో పోల్చుకుంటే యాక్సిడెంట్లు లేకుండా 99శాతం బస్సులను ప్రజలకు సౌకర్యవంతంగా నడుపుతూ,ఏ రకమైన ఇబ్బందులు వచ్చినా వెంటనే దాన్ని సరిచేసుకుని ప్రజలకు సేవలు అందించటంలో ఆర్టీసీ ముందుంటుందన్నారు. ఆర్టీసీలో కార్గో సేవలను కూడా విస్తృతం చేస్తామన్నారు.

కేంద్రం సాయంతో ఎలక్ట్రిక్ బస్సులను కొనుగోలు చేస్తామన్నారు. చార్జింగ్ సౌకర్యం కోసం అందుబాటులో ఉండేలా ఎక్కడికక్కడ చార్జింగ్ యూనిట్స్‌ను ఏర్పాటు చేస్తామన్నారు. ఆర్టీసీని అన్ని విధాలుగా అభివృద్ధి చేసి ఆదాయం పెంచుతామన్నారు. ఎలక్ట్రిక్ బస్సులను ప్రవేశపెట్టడం వల్ల ఆర్టీసీలో చాలా వరకు ఖర్చును తగ్గించవచ్చన్నారు. ఆర్టీసీకి ప్రయాణికులు ఎంతముఖ్యమో, సంస్థలో పనిచేసే కార్మికుల శ్రేయస్సు కూడా అంతే ముఖ్యమన్నారు. ఆర్టీసీలో కార్మిక సంఘాలకు గౌరవ అధ్యక్షుడిగా చాలా సంవత్సరాలుగా ఉన్నానన్నారు. కార్మికుల, ఉద్యోగుల సమస్యలు అన్నీ తనకు తెలుసన్నారు. ప్రభుత్వంలో ఆర్టీసీ విలీనానికి ముందు ఉద్యోగులకు ఆరోగ్యం విషయంలో ఆర్టీసీ పూర్తిగా బాధ్యత తీసుకుని వైద్యం చేయించేదని... ప్రభుత్వంలో కలిశాక వైద్య సేవల విషయంలో ఉద్యోగులకు అనేక సమస్యలు వస్తున్నాయన్నారు. అధికారులతో అధ్యయనం చేసిన తరువాత వాటిపై దృష్టి పెట్టి న్యాయం చేస్తానన్నారు. భవిష్యత్‌లో ఆర్టీసీని ఆర్థికంగా బలోపేతం చేస్తామన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు తనకు గురుతరమైన బాధ్యతను అప్పజెప్పారని, దాన్ని తప్పకుండా నెరవేరుస్తానన్నారు. ఒకరోజు ఆలస్యమైనా నమ్మినవారికి ముఖ్యమంత్రి సీఎం చంద్రబాబు రాజకీయంగా తప్పకుండా న్యాయం చేస్తారనన్నారు.

ప్రమాణ స్వీకార కార్యక్రమానికి హాజరైన వారిలో మంత్రులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, కొల్లు రవీంద్ర, అనగాని సత్యప్రసాద్, మాజీ మంత్రి పితాని సత్యనారాయణ, శాసనసభ్యులు వెనిగళ్ళ రాము, యార్లగడ్డ వెంకట్రావు, ధూళిపాళ్ల నరేంద్ర, నరేంద్ర వర్మ, హీరో సుమన్, నాగుల్ మీరా, అడ్వకేట్ రామకృష్ణ ప్రసాద్, ఆర్టీసీ అధికారులు బ్రహ్మానందరెడ్డి, చంద్రశేఖర్, రవి వర్మ, ఎంవై దానం, తదితరులతో పాటు నాయకులు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

### ముఖ్యఅతిథిగా రవాణాశాఖ మంత్రి మండిపల్లి

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా కార్పొరేషన్ (ఏపీఎస్ ఆర్టీసీ) చైర్మన్‌గా కొనకళ్ల నారాయణ బాధ్యతల స్వీకరణ కార్యక్రమానికి రాష్ట్ర రవాణా,యువజన, క్రీడా శాఖల మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఆర్టీసీ నూతన చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన నారాయణను మంత్రి శాలువతో ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు. అనంతరం పలువురు నాయకులు, సిబ్బంది ఆర్టీసీ కార్మికులు చైర్మన్‌కి అభినందనలు తెలిపారు.

### ఎంపీ సీటు త్యాగం చేసినందుకు మెరుగైన స్థానం: మంత్రి కొల్లు

ఆర్టీసీ చైర్మన్‌గా కొనకళ్ల నారాయణ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర గనులు,భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖల మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ పార్టీపట్ల అంకిత భావానికి,నిబద్ధతకు ఎప్పుడూ ప్రాధాన్యం ఉంటుందన్నారు. ఎంపీ సీటు త్యాగం చేసినందుకు కొనకళ్లకు సీఎం చంద్రబాబు మెరుగైనస్థానం కల్పించారన్నారు. గతంలో రాష్ట్ర విభజనను వ్యతిరేకిస్తూ ఎంపీ పదవికి సైతం కొనకళ్ల రాజీనామా చేశారని గుర్తు చేశారు. రైల్వే లైన్ డబ్లింగ్, నేషనల్ హైవే విస్తరణ ప్రాజెక్టులు ఆయన కృషి ఫలితంగా వచ్చిన వేనన్నారు. ఆర్టీసీ మజ్దూర్ యూనియన్ అధ్యక్షుడిగా ఆయన సేవలకు ఈ పదవి అంకితం అన్నారు. గత ప్రభుత్వంఆర్టీసీని ప్రభుత్వంలో విలీనంపేరుతో మొత్తం వ్యవస్థను నాశనం చేసిందన్నారు.నష్టాల్లో ఉన్న ఆర్టీసీని లాభాల్లో నడిపించగల సత్తా కొనకళ్ల నారాయణకు ఉందని గుర్తించే సీఎం చంద్రబాబు ఆయనకు ఈ పదవి ఇచ్చారన్నారు.



## తిరుపతి-ఢిల్లీ విమాన సర్వీసు ప్రారంభించిన కింజరాపు



రేణిగుంట(చైతన్య రథం): ఇండిగో ఎయిర్లైన్స్ నిర్వహిస్తున్న తిరుపతి - ఢిల్లీ ప్రత్యేక విమాన సేవలను తిరుపతి విమానాశ్రయంలో కేంద్ర పౌరవిమానయాన మంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు శనివారం ఉదయం ప్రారంభించారు. ప్రయాణికుడికి మొట్టమొదటి బోర్డింగ్ పాస్‌ను మంత్రి అందజేశారు. కార్యక్రమానికి విమానాశ్రయ అథారిటీఆఫ్ ఇండియా చైర్మన్ ఎం.సురేష్, జెసి శుభం బన్సల్, శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ కుమార్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. అనంతరం రేణిగుంట విమానాశ్రయం ముందు భాగంలో మంత్రి రామ్మోహన్‌నాయుడు మొక్కలు నాటారు. ఎయిర్పోర్ట్ అథారిటీ ఆఫ్ఇండియా చైర్మెన్ ఎస్ సురేష్, రీజినల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎస్‌జి ఫణిక్కర్, తిరు పతి ఎయిర్‌పోర్టు డైరెక్టర్ శ్రీనివాసరావు మన్నే, శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల, తిరుపతి ఎంపీ మద్దెల గురుమూర్తి తదితరులు పాల్గొన్నారు.



## వర్ల రామయ్యను కలిసిన వెయిట్ లిఫ్టింగ్ క్రీడాకారుడు

**కామన్‌వెల్త్ క్రీడలకు సహకారం అందించాలని వినతి**

**ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకెళతానని హామీ**



మంగళగిరి(చైతన్యరథం): విదేశాల్లో పతకాలు సాధించిన వెయిట్ లిఫ్టింగ్ క్రీడాకారుడు మందంపల్లి శ్రీనివాసరావు శనివారం మంగళగిరి టీడీపీ కేంద్ర కార్యాలయంలో టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యులు వర్ల రామయ్యను కలిశాడు. 2026లో జరగబోయే కామన్ వెల్త్ పోటీల్లో పాల్గొనేందుకు సహాయ సహకారాలు అందించాలని విజ్ఞప్తిచేశాడు. వృత్తిరీత్యా కాకినాడ ఆర్టీసీ డిపోలో డ్రైవర్ అయిన శ్రీనివాసరావు వెయిట్ లిఫ్టర్‌గాను ప్రతిభ చాటుకు న్నారు. తన సొంత డబ్బు, స్నేహితులు ఇచ్చిన సహకారంతో దేశ విదేశాల్లో అంతర్జాతీయ వెయిట్ లిఫ్టింగ్ పోటీల్లో పాల్గొంటూ పతకాలు సాధించాడు. ఇటీవల మలేషియా, సింగ పూర్‌లో నిర్వహించిన వెయిట్ లిఫ్టింగ్‌లో 105 కిలోల బరువున్న శ్రేణిలో పాల్గొని 520 కిలోల బరువు ఎత్తి ప్రథమస్థానంలో నిలిచి బంగారు పతకం సొంతం చేసుకున్నాడు. అక్క డ మొత్తం మూడు పతకాలు సాధించాడు. ఈ సందర్భంగా వర్ల రామయ్య ఆయనను అభినందించారు. దేశంలో క్రీడలను ప్రోత్సహించడంలో అందరు ముఖ్యమంత్రులకంటే చంద్ర బాబు ముందుంటారని, మట్టిలో మాణిక్యాలను వెలికితీయాలని పదేపదే చెబుతుంటారని గుర్తు చేశారు. చంద్రబాబు హయాంలోనే స్టేడియాలు అభివృద్ధి చెందాయని, మంగళగిరి స్టేడియాన్ని అభివృద్ధి చేసి అంతర్జాతీయ క్రీడలను నిర్వహించేలా చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. గతంలో యాఫ్రో ఏషియన్ జాతీయ క్రీడలు బ్రహ్మాండంగా నిర్వహించిన ఘనత చంద్రబా బుదని కొనియాడారు. శ్రీనివాసరావును సీఎం దగ్గరకు తీసుకెళ్లి రాష్ట్రం తరపున అంతర్జాతీయ క్రీడల్లో పాల్గొనడానికి అవకాశం కల్పించమని కోరతానని తెలిపారు. ఆర్థిక సాయం, ఇతర సౌకర్యాలు కల్పించేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. శ్రీనివాసరావుకు ప్రత్యేక జిమ్ము ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని, రాష్ట్రానికి పేరు తీసుకొచ్చే సత్తా ఆయనలో ఉందని ప్రశంసించారు.

చైతన్యరథం

# దుర్గగుడిలో దేవాదాయ మంత్రి ఆనం ఆకస్మిక పర్యటన





- క్యూలైన్లలో భక్తులకు కల్పిస్తున్న సదుపాయాలపై ఆరా
- నేటి నుంచి క్యూలైన్‌లో పాలు, మజ్జిగ పంపిణీ
- ప్రతిరోజూ నుంచి ఫీడ్ బ్యాక్ తీసుకోవాలని ఆదేశం

విజయవాడ(చైతన్యరథం): దుర్గగుడిలో శరన్నవ రాత్రుల ఉత్సవాలు,భక్తులకు సౌకర్యాలు,వసతులపై దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి శనివారం సాయంత్రం సమీక్షించారు. క్యూలైన్‌లలో భక్తులకు తాగునీరు అందుతున్నాయా లేదా, సమస్యలు ఏమైనా ఉన్నాయా అని భక్తులను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. అమ్మవారి దర్శనం బాగాజరుగుతుందా లేదా అని క్యూలైన్లలో నిలబడి పరిశీలించారు. ఈసందర్భంగా భక్తులు తమకు కల్పిస్తున్న సౌకర్యాలపై సంతృప్తి వ్యక్తం చేశారు. తమకు గతంలో కంటే మరింతమెరుగ్గా అమ్మవారి దర్శనం లభిస్తోందని ఆనందం వ్యక్తం చేశారు. వసతులు కూడా మెరుగ్గా ఉన్నాయని వివరించారు. ఈ సందర్భంగా మంత్రి అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం దేవాలయ ప్రాంగణంలోనే ఉత్సవాలు నిర్వహిస్తున్న తీరుపై ఉన్న తాధికారులతో సమీక్ష జరిపారు. ప్రతిరోజూ మూడు నాలుగుసార్లు భక్తుల నుంచి ఫీడ్ బ్యాక్ తీసుకోవాలని,వారు సూచించినప్రకారం అదనపు సదుపాయాల కల్పనకుచర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు భక్తులసౌకర్యాలకు పెద్దపీట వేయాలని పదేపదే సూచిస్తున్న విషయాన్ని అధికారులకు గుర్తు చేశారు. ఉత్సవాలు జరిగే మిగిలిన రోజుల్లో నేటి నుంచి తాగు నీటితో పాటు పాలు, మజ్జిగ కూడా పంపిణీ చేయాలని ఆదేశాలు ఇచ్చారు.

### నదీమ తల్లి హారతుల్లో పాల్గొన్న మంత్రి

అమ్మవారి దర్శనానికి ముందు కృష్ణా నదికి ప్రతి నిత్యం ఇస్తున్న నవహారతుల్లో మంత్రి పాల్గొన్నారు. హారతుల్లో భక్తులు మరింత ఎక్కువ సంఖ్యలో పాల్గొనేలా చూడాలని అధికారులను ఆదేశించారు. మంత్రి వెంట దేవాదాయశాఖ కమిషనర్ ఎస్.సత్యనారాయణ, ఆలయ ఈవో కె.ఎస్.రామారావు తదితరులు ఉన్నారు.

# అంగన్‌వాడీలకు ఏ కష్టమొచ్చినా నేనున్నా



- సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తా
- మహిళా శిశు సంక్షేమ మంత్రి గుమ్మడి సంధ్యారాణి

సాలూరు(చైతన్యరథం): మహిళా రక్షణపై శనివారం జరిగిన అవగాహన సదస్సులో మంత్రి సంధ్యారాణి పాల్గొన్నారు. మహిళా ప్రజా ప్రతినిధులు, జిల్లా మహిళా అధికారులు, టీచర్లు, అంగన్‌వాడీలు, వందల సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మనరక్షణకు మనమే నడుం కట్టాలని పిలుపునిచ్చారు. పిల్లలకు విద్యాబుద్ధులతో పాటు ఆటల్లో కూడా ప్రావీణ్యత కల్పించేలా తీర్చిదిద్దాలని సూచించారు. ఎక్కడ మహిళలకు అన్యాయం జరిగినా వెంటనే స్పందించి పోలీసు హెల్ప్ లైన్ నెంబర్లకు ఫోన్ చేసి కాపాడాలని విజ్ఞప్తి చేశారు. అంగన్‌వాడీ వర్కర్ల సమస్యలను ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకువెళతామని, మీకు ఏ కష్టం వచ్చినా నేనున్నానంటూ భరోసాఇచ్చారు. చిన్న పిల్లలు కూడా ఒంటరిగా బయటకు వెళ్లలేక పోతున్నారు... ఆరు నెలల పాప అయినా, 60ఏళ్ల బామ్మ అయినా కూడా అత్యాచారానికి గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బాల్య వివాహాలను అరికట్టాల్సిన బాధ్యత ముందుగా అంగన్‌వాడీలపై ఉందన్నారు. ముఖ్యమైన నెంబర్లను అంగన్‌వాడీలో డాట్ ద్వారా ప్రదర్శించాలని, ప్రతి పాఠశాలలో కూడా ఆ నెంబర్లు పెట్టాలని సూచించారు. దీపావళి నుంచి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు ఇస్తున్నామని, అంగన్‌వాడీ భవనాలు లేని వారికి కూడా మంజూరు చేయిస్తామని చెప్పారు. ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి మీ సమస్యను తీసుకువెళ్లి పరిష్కరిస్తానని సభాముఖంగా హామీ ఇచ్చారు.

### విశ్వనాథపురంలో పర్యటన

పాచిపెంట మండలం విశ్వనాథపురం గ్రామంలో మంత్రి సంధ్యారాణి పర్యటించారు. డయేరియా బారిన పడిన వారి పరిస్థితిని అధికారులను అడిగి తెలుసుకున్నారు. డయేరియాతో ఇద్దరు చనిపోవటం బాధాకరమన్నారు. గ్రామంలో 24గంటలు మెడికల్ క్యాంప్, అంబులెన్స్ నిరంతరాయంగా పనిచేయాలని అధికారులకు సూచించారు.గ్రామంలో పరిస్థితిపై ఎప్పటికప్పుడు నివేదిక ఇవ్వాలని ఆదేశించారు.



# వరల్డ్ స్కేట్ గేమ్స్‌లో కాంస్యం సాధించిన ఆర్యాణికి మంత్రి మండిపల్లి అభినందనలు

విజయవాడ (చైతన్యరథం): ఇటీవల ఇటలీలో జరిగిన వరల్డ్ స్కేట్ గేమ్స్ ఇటలీ-2024 రోలర్ డెర్బీ విభాగంలో ఇండియా తరుపున ఆడి కాంస్య పతకం సాధించిన చేబోయిన ఆర్యాణిని విజయవాడ క్యాంపు కార్యాలయంలో మంత్రి రాంప్రసాద్‌రెడ్డి శనివారం అభినందించారు. ఆర్యాణి అభిరుచి తెలుసుకుని ఆ రంగంలో ప్రోత్సహించటమే కాకుండా, స్వయంగా కోచింగ్ ఇచ్చిన తండ్రి శివపరమేశ్వరరావు, తల్లి నాగస్వర్ణను ప్రత్యేకంగా అభినందించారు. విజయవాడ మధురానగర్‌కి చెందిన ఆర్యాణి వరల్డ్ స్కేట్ గేమ్స్ ఇటలీ-2024లో కాంస్య పతకం గెలుపొందిన విషయం తెలుసుకుని ప్రత్యేకంగా



ఆహ్వానించి మంత్రి అభినందనలు తెలియజేశారు. ఆర్యాణి 2019లో స్పెయిన్‌లో జరిగిన వరల్డ్ స్కేట్ గేమ్స్‌లో కూడా అత్యుత్తమ ప్రదర్శనతో సెమీస్ వరకు వెళ్లిగలిగింది. తనని అభినందించిన క్రీడాశాఖ మంత్రికి చెబోయిన ఆర్యాణి కృతజ్ఞతలు తెలిపారు.

# ఐపీఎల్ తరహాలో బీబీఎల్ లీగ్

- డిసెంబర్‌లో విశాఖలో నిర్వహణ
- లోగో, పోస్టర్ ఆవిష్కరించిన ఏసీఏ అధ్యక్షుడు

విజయవాడ (చైతన్య రథం): బిగ్ భారత్ క్రికెట్ లీగ్ (బిబిఎల్) లోగో అండ్ పోస్టర్‌ను ఏసీఏ అధ్యక్షుడు, ఎంపీ కేశినేని శివనాథ్ గురునానక్ కాలనీలోని విజయవాడ పార్లమెంట్ కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో శనివారం ఆవిష్కరించారు. రాష్ట్రంలోని పలు సెక్టార్ల నుంచి ఈ లీగ్‌లో మొత్తం 100 జట్లు పాల్గొంటాయని ఏసీఏ అధ్యక్షుడు, ఎంపీ కేశినేని శివనాథ్‌కి బిబిఎల్ ఫౌండర్ చారుణ్య సాయి వివరించారు. అలాగే ఐపీఎల్ తరహాలో టోర్నమెంట్‌ను డిసెంబర్‌లో విశాఖపట్నంలో నిర్వహించనున్నట్లు తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని సెక్టార్లు లీగ్‌లో పాల్గొంటారని వివరించారు.

ఈ సందర్భంగా బిబిఎల్ నిర్వాహకులను లీగ్ నిర్వహణ ఎలా ఉంటుందనే వివరాలను కేశినేని శివనాథ్ అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో బిబిఎల్ కో-ఫౌండర్స్ భరణి, చైతన్య, జశ్వంత్, మనీష్, సెక్రటరీ సూరజ్, వైస్ సెక్రటరీ రోహిత్, అడ్వైజరీ హెడ్ రవిశంకర్ తదితరులు పాల్గొన్నారు.



# మార్క్‌ఫెడ్ అభివృద్ధికి కృషిచేస్తా

- ఈ పదవి ఇచ్చిన సీఎం చంద్రబాబుకు రుణపడి ఉంటా
- సంస్థ నూతన చైర్మన్ కర్రోతు బంగార్రాజు కృతజ్ఞతలు
- మేళతాళాలతో అట్టహాసంగా బాధ్యతల స్వీకరణ
- హాజరైన పలువురు ముఖ్యనాయకులు





విజయవాడ(చైతన్యరథం): తనపై నమ్మకంతో మార్క్‌ఫెడ్ చైర్మన్‌గా నియమించిన ముఖ్యమంత్రి చంద్రబాబుకు రుణపడి ఉంటానని సంస్థ నూతన చైర్మన్ కర్రోతు బంగార్రాజు అన్నారు. విజయవాడలోని మార్క్‌ఫెడ్ రాష్ట్ర కార్యాలయంలో శనివారం చైర్మన్‌గా బంగార్రాజు బాధ్యతలు స్వీకరించారు. వేద పండితుల మంత్రోచ్ఛారణలు, మేళతాళాలతో ఎంతో అట్టహాసంగా బంగార్రాజు బాధ్యతల స్వీకరణ మహోత్సవం ఘనంగా జరిగింది. మార్క్‌ఫెడ్ ఎండీ మనజీర్ జీలాని సమూన్ ఆధ్వర్యంలో అధికారులు పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేశారు. బంగార్రాజుతోపాటు డైరెక్టర్లుగా నియమితులైన అన్నేపు రామకృష్ణ నాయుడు (శ్రీకాకుళం), పరసా వెంకటరత్నం (సుళ్లూరుపేట), కేసీ హరి (అనంతపురం), వంగల శశిభూషణ్ రెడ్డి (కడప), గుండుభోగుల నరసింహారావు (రాజోలు) బాధ్యతలు చేపట్టారు. కుటుంబ సభ్యులతో కలిసి కార్యాలయంలో బంగార్రాజు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనపై ఎంతో నమ్మకంతో ఇంత పెద్ద బాధ్యత అప్పగించిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు రుణపడి ఉంటాననన్నారు. తనకు ఇచ్చిన పదవికి వన్నె తెచ్చేందుకు కృషి చేస్తానన్నారు. అలాగే రాష్ట్ర వ్యాప్తంగా మార్క్‌ఫెడ్ అభివృద్ధి కోసం ప్రత్యేక చర్యలు చేపడతామన్నారు. రైతులకు పూర్తిస్థాయిలో ఎరువులు అందేలా చూస్తామన్నారు. పప్పుధాన్యాలకు మద్దతు ధర కల్పించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. పసుపు, మొక్కజొన్న రైతులకు గిట్టుబాటు ధర కల్పిస్తామన్నారు.

ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాస్, విజయనగరం పార్లమెంట్ సభ్యుడు కలిశెట్టి అప్పలనాయుడు, మాజీ ఎమ్మెల్సీ బాబూ రాజేంద్రప్రసాద్, మార్క్‌ఫెడ్ జనరల్ మేనేజర్ సీహెచ్ శ్రీనివాసరావు, విశాఖ నార్త్ నియోజకవర్గం ఇంచార్జ్ సువ్వాడ రవిశేఖర్, భోగాపురం మండల టీడీపీ అధ్యక్షుడు కర్రోతు సత్యనారాయణ, ఆంధ్రప్రదేశ్ తూర్పు కాపు సంక్షేమ సంఘం విజయవాడ పట్టణ అధ్యక్షుడు మహంతి వాసుదేవరావు, టీడీపీ పార్లమెంట్ ప్రతినిధి గేదల రాజారావు, నెల్లిమర్ల టీడీపీ మండల పార్టీ అధ్యక్షుడు కడగల ఆనంద కుమార్, పలువురు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## ఏపీఐఐసీ, మారిటైం బోర్డు నూతన చైర్మన్లకు హోం మంత్రి అనిత అభినందనలు



- బాధ్యతలను స్వీకరించిన మంతెన రామరాజు, దామచర్ల సత్యలను సత్కరించిన మంత్రి
- పోర్టుల అభివృద్ధి, పరిశ్రమల ఏర్పాటు ద్వారా యువతకు విరివిగా ఉద్యోగాలివ్వాలని సూచన

అమరావతి(చైతన్యరథం): రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం వచ్చాక వివిధ జిల్లాల పారిశ్రామిక పార్కుల్లో 203 సంస్థలకు ఏపీఐఐసీ భూములను కేటాయించడం శుభపరిణామమని హోం మంత్రి వంగలపూడి అనిత అన్నారు. భూముల కేటాయింపులు జరిగిన పరిశ్రమల ద్వారా రూ.2,349.86 కోట్ల పెట్టుబడులు, 4,300 మంది యువతకు ఉద్యోగాలు రానున్నాయని ఆమె స్పష్టం చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పారిశ్రామిక మౌలిక సదుపాయాల అభివృద్ధి సంస్థ (ఏపీఐఐసీ) కార్పొరేషన్ చైర్మన్‌గా శనివారం బాధ్యతలు చేపట్టిన మంతెన రాంబాబు (రామ)రాజును హోంమంత్రి అనిత అభినందించారు. ఏపీ మారిటైం బోర్డు (ఏపీఎంబీ) కార్యాలయ సమీపంలోని రాయల్ కన్వెన్షన్ హాల్‌లో జరిగిన ఏపీఎంబీ చైర్మన్ దామచర్ల సత్యనారాయణ (సత్య) ప్రమాణస్వీకార కార్యక్రమానికి సైతం ఆమె హాజరయ్యారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం నియమించిన ఏపీఐఐసీ, ఏపీ మారిటైం బోర్డు నూతన చైర్మన్ల ప్రమాణ స్వీకారం సందర్భంగా హోం మంత్రి వారిని సత్కరించి అభినందనలు తెలియజేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నాయకత్వంలో పరిశ్రమల ఏర్పాటు, పోర్టుల అభివృద్ధితో రాష్ట్ర యువతకు పెద్ద ఎత్తున ఉద్యోగ అవకాశాలు అందించాలని హోం మంత్రి అనిత ఆకాంక్షించారు.



# పారిశ్రామికాభివృద్ధికి చర్యలు



- బాధ్యతల స్వీకరణ అనంతరం ఏపీఐఐసీ నూతన చైర్మన్ మంతెన
- మంత్రులు, నేతల అభినందనలు

విజయవాడ (చైతన్యరథం): రాష్ట్రంలో కొత్త పరిశ్రమల ఏర్పాటుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని ఏపీఐఐసీ నూతన చైర్మన్ మంతెన రామరాజు అన్నారు. ఆంధ్రప్రదేశ్ ఇండస్ట్రియల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ (ఏపీఐఐసీ) చైర్మన్‌గా నియమితులైన మంతెన రామరాజు మంగళగిరి ఆటోనగర్‌లోని ఏపీఐఐసీ భవన్‌లో శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించి బాధ్యతలు చేపట్టారు. ఈ కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై చైర్మన్ మంతెన రామరాజుకు పూలమాలలు వేసి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా రామరాజు మాట్లాడుతూ ఏపీఐఐసీ చైర్మన్‌గా తనను నియమించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడికి, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కి, మంత్రి నారా లోకేష్‌కు ధన్యవాదాలు తెలియజేశారు. 2014-19 మధ్య టీడీపీ ప్రభుత్వం అధికారంలో ఎన్నో జాతీయ, అంతర్జాతీయ పరిశ్రమలు మన రాష్ట్రానికి వచ్చాయన్నారు. గత ఐదేళ్ల వైసీపీ పాలనలో రాష్ట్రంలో పారిశ్రామికాభివృద్ధి పడకేసిందన్నారు. కొత్తగా పరిశ్రమలు రాకపోగా ఉన్నవాటినీ తరిమేశారన్నారు. తిరిగి అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం పారిశ్రామికాభివృద్ధిపై ప్రత్యేకంగా దృష్టి సారిస్తోందన్నారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో రాష్ట్రానికి పరిశ్రమలను రప్పించేందుకు సీఎం చంద్రబాబు కృషి చేస్తున్నారన్నారు. మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు నిరుద్యోగులకు 20 లక్షల ఉద్యోగాలు కల్పించేందుకు సీఎం చంద్రబాబు, విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేష్ ప్రణాళిక సిద్ధంచేసినట్లు రామరాజు తెలియజేశారు. ప్రభుత్వంతో చర్చించి ప్రతి నియోజకవర్గంలో ఏపీఐఐసీ ద్వారా చిన్న సంస్థలకు స్థలాలు కేటాయించి రాష్ట్ర వ్యాప్తంగా పారిశ్రామిక అభివృద్ధికి చర్యలు తీసుకుంటామన్నారు. ఎన్డీఏ కూటమి ఎన్నికల ప్రచారంలో హామీ ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాల అమలుకు అహర్నిశలు కృషి చేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రాభివృద్ధికి సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రులు అహర్నిశలు కృషి చేస్తున్నారని మంతెన రామరాజు అన్నారు. ఏపీఐఐసీ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన రామరాజును పలువురు మంత్రులు, నేతలు అభినందించి, శుభాకాంక్షలు తెలియజేశారు.

### పెట్టుబడులకు పెద్దపీట వేయాలి: మంత్రి కొల్లు

ఏపీఐఐసీ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన మంతెన రాంబాబు రాజు(రామరాజు)ను సంస్థ కార్యాలయంలో రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖల మంత్రి కొల్లు రవీంద్ర సత్కరించి, శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్రానికి పరిశ్రమలు, పెట్టుబడుల ఆకర్షణకు పెద్దపీట వేయాలని సూచించారు. ఉన్నత విలువలతో రాజకీయం చేసే రామరాజు లాంటి వ్యక్తి ఏపీఐఐసీ లాంటి కీలక వ్యవస్థలో ఉండటం సంతోషంగా ఉందన్నారు. రామరాజు నాయకత్వంలో పెట్టుబడులకు గమ్యస్థానంలా ఆంధ్రప్రదేశ్ మారుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

### మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి అభినందనలు



ఏపీఐఐసీ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన మంతెన రామరాజుకు రాష్ట్ర రోడ్లు, భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాలశాఖల మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి శుభా కాంక్షలు తెలిపారు. మంగళగిరిలోని ఏపీఐఐసీ కార్యాలయంలో మంతెన రామరాజుకు పుష్పగుచ్ఛం అందించి అభినందనలు తెలిపారు. రామరాజు నాయకత్వంలో ఏపీఐఐసీ ద్వారా రాష్ట్రానికి పెద్దఎత్తున పరిశ్రమలు రావాలని ఆకాంక్షించారు.

### మంత్రి డోలా శుభాకాంక్షలు

ఏపీఐఐసీ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన మంతెన రామరాజుకు మంత్రి డా. డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి అభినందనలు తెలియజేశారు. మంగళగిరిలోని ఏపీఐఐసీ కార్యాలయానికి వెళ్లి రామరాజుకు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.



# పోర్టుల అభివృద్ధితో మరిన్ని పెట్టుబడులు రప్పిస్తా



- ఏపీ మారిటైం బోర్డు నూతన చైర్మన్ దామచర్ల సత్య
- సంస్థ కార్యాలయంలో బాధ్యతల స్వీకరణ
- హాజరైన పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు, నాయకులు

అమరావతి(చైతన్యరథం): రాష్ట్రంలో పోర్టులను అభివృద్ధి చేసి తద్వారా మరిన్ని పెట్టుబడులను రప్పించేందుకు కృషి చేస్తానని ఏపీ మారిటైం బోర్డు నూతన చైర్మన్ దామచర్ల సత్యనారాయణ (సత్య) అన్నారు. మంగళగిరిలోని ఐహెచ్‌సీ కార్పొరేట్ భవనంలోని ఆంధ్రప్రదేశ్ మారిటైమ్ బోర్డు కార్యాలయంలో సంస్థ నూతన చైర్మన్‌గా దామచర్ల సత్య శనివారం మధ్యాహ్నం 12:36 నిమిషాలకు కుటుంబసభ్యులతో పూజలు నిర్వహించి బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ తనపై నమ్మకం ఉంచి మారిటైం బోర్డు చైర్మన్ గా అవకాశం కల్పించినందుకు చాలా సంతోషంగా ఉందన్నారు. పోర్టులు, హార్బర్ల అభివృద్ధికి నిరంతరం కృషి చేసి మరిన్ని పెట్టుబడులు వచ్చేలా చేసి యువతకు పెద్ద ఎత్తున ఉపాధి కల్పిస్తానని తెలియచేశారు. తాను ఈ స్థాయికి ఎదిగేందుకు కొండపి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు కృషి మరువలేనిదన్నారు. వారి కోసం, కొండపి నియోజకవర్గ అభివృద్ధికి ఎల్లవేళలా కృషి చేస్తానని తెలిపారు.

మంత్రులు వంగలపూడి అనిత, బీసీ జనార్దన్ రెడ్డి, డా డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి, గొట్టిపాటి రవికుమార్, అనగాని సత్య ప్రసాద్, కొల్లు రవీంద్ర, రాష్ట్ర పార్టీ అధ్యక్షుడు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాస్, ఎమ్మెల్యేలు ముత్తుముల అశోక్ రెడ్డి (గిద్దలూరు), బిఎన్ విజయ్ కుమార్ (సంతనూతలాడు) కార్యాలయంలో దామచర్ల సత్యకి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కార్యాలయం వెనుక వైపు ఉన్న రాయల్ కన్వెన్షన్‌లో ఏర్పాటు చేసిన బాధ్యత స్వీకరణోత్సవ సభకు రాష్ట్ర మంత్రి కొండపల్లి శ్రీనివాస్ గారు, నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణ దేవరాయలు, ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్, రాష్ట్రంలోని వివిధ నియోజక వర్గాల శాసనసభ్యులు, మాజీ శాసనసభ్యులు, పలు కార్పొరేషన్ చైర్మన్లు, తెలుగుదేశం పార్టీ నాయకులు హాజరై సత్యకి శుభాకాంక్షలు తెలిపారు.

ఎన్నికల వేళ ఉత్తరాంధ్ర ఇన్‌చార్జిగా వ్యవహ రించిన కారణంగా ఉత్తరాంధ్ర నియోజకవర్గాల శాసనసభ్యులు, మాజీ శాసనసభ్యులు హాజరై శు భాకంక్షలు తెలిపారు. సత్య స్థానిక నియోజకవర్గం ప్రకాశం జిల్లా , కొండపి నియోజకవర్గం నుండి భారీ ఎత్తున నాయకులు, కార్యకర్తలు పాల్గొని శు భాకాంక్షలు తెలిపారు.

### రాష్ట్రాన్ని అగ్రపథంలో నిలపాలి: మంత్రి కొల్లు

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మారిటైం బోర్డు కార్పొరేషన్ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన దామచర్ల సత్యను రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖల మంత్రి కొల్లు రవీంద్ర ఆత్మీయంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. మెరైన్ ఎగుమతుల్లో రాష్ట్రాన్ని అగ్రపథంలో నడిపించే బాధ్యత దామచర్ల సత్య తీసుకోవాలన్నారు. తద్వారా భారీ ఎత్తున ఉద్యోగాలు, ఉపాధి అవకాశాలు కల్పించాలనీ మంత్రి కొల్లు రవీంద్ర సూచించారు.



## సీఎం చంద్రబాబు మార్గదర్శకత్వంలో...

# పర్యాటక రంగాన్ని పరుగులు పెట్టిస్తా





- ఏపీ టీడీసీ నూతన చైర్మన్ డాక్టర్ నూకసాని బాలాజీ
- చైర్మన్‌గా పదవీ బాధ్యతల స్వీకరణ

విజయవాడ(చైతన్యరథం): సీఎం చంద్రబాబు మార్గదర్శకత్వంలో రాష్ట్రంలో పర్యాటక రంగాన్ని పరుగులు పెట్టిస్తానని టూరిజం కార్పొరేషన్ నూతన చైర్మన్ డాక్టర్ నూకసాని బాలాజీ అన్నారు. విజయవాడ ఆటోనగర్‌లోని ఆంధ్రప్రదేశ్ టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ఏపీ టీడీసీ) ప్రధాన కార్యాలయంలో సంస్థ నూతన చైర్మన్‌గా డాక్టర్ నూకసాని బాలాజీ వేద పండితుల ఆశీర్వచనాల మధ్య శనివారం ఉదయం పండుగ వాతావరణంలో బాధ్యతలు స్వీకరించారు. విద్యాధికుడు, సౌమ్యుడిగా పేరున్న డాక్టర్ నూకసాని బాలాజీ ప్రకాశం జిల్లా టీడీపీ అధ్యక్షుడు కావడం, అందరితోనూ కలుపుగోలుతనంతో ఉండే వ్యక్తి కావటంతో రాష్ట్రం నలుమూలల నుండి ప్రజా ప్రతినిధులు, వివిధ రంగాల ప్రముఖులు విచ్చేయడంతో పదవీ బాధ్యతల స్వీకరణ కార్యక్రమం ఆద్యంతం పండుగ వాతావరణం మధ్య అత్యంత కోలాహలంగా జరిగింది. అనంతరం మీడియా సమావేశంలో నూకసాని మాట్లాడుతూ తనకు ఈ బాధ్యతలు అప్పగించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడికి కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్యమంత్రి దార్శనికత ఎంత గొప్పదో తనకు తెలుసని, ఆ బాటలోనే పయనించి ఏపీటీడీసీని ప్రగతి పథంలో నడిపించడానికి తన వంతు కృషి చేస్తానన్నారు. బాధ్యతలు స్వీకరించిన పిదప ఏపీటీడీసీ మేనేజింగ్ డైరెక్టర్ అభిషిక్త్ కిషోర్.. చైర్మన్‌కు పుష్పగుచ్ఛం అందించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అనేకమంది ప్రజా ప్రతినిధులు, ప్రముఖులు పాల్గొన్నారు రాష్ట్ర టీడీపీ అధ్యక్షుడు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు, మంత్రులు గొట్టిపాటి రవికుమార్, అనగాని సత్యప్రసాద్, కొల్లు రవీంద్ర, డాక్టర్ శ్రీ బాల వీరాంజనేయ స్వామి, బాపట్ల ఎంపీ తేన్నేటి కృష్ణ ప్రసాద్, ఎమ్మెల్యేలు కూన రవికుమార్ (ఆమదాలవలస), గద్దె రామ్మోహన్ రావు (విజయవాడ తూర్పు), యార్లగడ్డ వెంకట్రావు (గన్నవరం), బుర్ల రామాంజనేయులు (ప్రత్తిపాడు), ఎరపతినేని శ్రీనివాసరావు(గురజాల), వేగేసిన నరేంద్ర వర్మ (బాపట్ల), దామచర్ల జనార్ధన్ (ఒంగోలు), ముత్తుమల అశోక్ రెడ్డి (గిద్దలూరు), ఉగ్ర నరసింహారెడ్డి(కనిగిరి), బిఎన్ విజయ్ కుమార్ (సంతనూతలపాడు), ఏలూరు సాంబశివరావు (పర్చూరు), ఇంటూరి నాగేశ్వరావు (కందుకూరు), మద్దులూరు మాలకొండయ్య (చీరాల), ఎమ్మెల్సీలు పర్చూరి అశోక్ బాబు, భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి, దువ్వాడ రామారావు, ఏపీఐఐసీ చైర్మన్ మంతెన రామరాజు, SEEDP chairman గుణపాటి దీపక్‌రెడ్డి, ఆంధ్రప్రదేశ్ వినియోగదారుల రక్షణ మండలి చైర్మన్ పీతల సుజాత, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర, పార్టీ నాయకులు మంతెన రామరాజు, జంగా కృష్ణమూర్తి, దర్శి ఇన్‌చార్జి గొట్టిపాటి లక్ష్మీ, యర్రగొండపాలెం ఇన్‌చార్జి గూడూరు ఎలక్షన్ బాబు, నారపుశెట్టి పాపారావు, గోరంట్ల రవికుమార్, రాష్ట్ర యాదవ సంఘం సాధికార సమితి అధ్యక్షుడు నాగేశ్వరరావు, రాష్ట్ర బీసీ సంక్షేమ అధ్యక్షుడు కేశవరావు, రాష్ట్ర బీసీ నాయకుడు మద్దెల గురుమూర్తి, రాష్ట్ర బీసీ సంఘం తాడిబోయిన చంద్రశేఖర్ యాదవ్, ప్రకాశం గుంటూరు కృష్ణాజిల్లాల నాయకులు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# శాప్ కార్యకలాపాలన్నీ ప్రజల్లోకి వెళ్లాలి

- ఎప్పటికప్పుడు క్రీడాకారులకు అప్డేట్స్ ఇవ్వాలి
- పనితీరు పారదర్శకంగా ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలి
- అధికారులకు శాప్ చైర్మన్ రవినాయుడు సూచన

విజయవాడ (చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్ క్రీడా ప్రాధికార సంస్థ (శాప్) నిర్వహించే కార్యక్రమాలన్నీ ప్రజల్లోకి వెళ్లాలని శాప్ చైర్మన్ అనిమిని రవినాయుడు పేర్కొన్నా రు. విజయవాడలోని శాప్ కార్యాలయం లో సంస్థ ఎండీ పీఎస్ గిరీషాను శనివారం ఆయన కలిశారు. తొలుత ఎండీ గిరీషా కార్యాలయంలోని అధికారులను, సిబ్బంది ని శాప్ చైర్మన్‌కు పరిచయం చేశారు. అనంతరం శాప్ చేపట్టిన పనులన్నిటినీ పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ రూపంలో చైర్మన్ రవినాయుడుకి ఎండీ గిరీషా వివ రించారు. శాప్ విధుల నిర్వహణ, డిస్ట్రిక్ట్ స్పోర్ట్స్ అథారిటీల పనితీరు, శాప్ ఉద్యోగు ల పనితీరు,క్రీడా స్థలాలు, స్కూల్ గ్రౌండ్స్, క్రీడాకారులకు కావాల్సిన సదుపాయాలు, శాప్ ఫండ్స్, క్రీడా పాలసీలు, జీవోలు, రెసిడెన్షియల్ అకాడమీలు,స్పోర్ట్స్ హాస్టళ్లు, అడ్మినిస్ట్రేషన్, కోచింగ్ స్టాఫ్, స్పోర్ట్స్ అసోసియేషన్లు, స్పోర్ట్స్ కోటా అడ్మిషన్లు, రిక్రూటుమెంట్లు, క్రీడా ప్రోత్సాహకాలు, ఇన్వెస్ట్‌మెంట్లు, ఫైనాన్షియల్ అసిస్టెన్స్, ఖేలో ఇండియా పర్క్స్, పెండింగ్ పర్క్స్, స్టేడియంల అభివృద్ధి, క్రీడాకారుల సమస్యలు, శాప్ లోని లోటుపాట్లపై చైర్మన్ రవినాయుడు సమీక్షించారు. ఈ సందర్భంగా శాప్ చైర్మన్ రవినాయుడు మాట్లాడుతూ...ఆంధ్రప్రదేశ్ క్రీడా ప్రాధికార సంస్థ(శాప్)లో చేసిన పనులు, ప్రస్తుతం చేస్తున్న పనులు, రానున్న కాలంలో చేయబోయే పనులు సైతం ప్రజలకు ఎప్పటికప్పుడు చేరాలన్నారు. శాప్ గతంలా కాకుండా జవాబుదారీతనంతో పని చేస్తుందనేది క్రీడాకారులు, ప్రజలకు తెలియాలన్నారు. క్రీడారంగానికి కావాల్సిన మౌలిక సదుపాయాలు కల్పిస్తూ, గత ప్రభుత్వ పొరపాట్లను సరిదిద్దుతూ శాప్ ను ముందుకు తీసుకెళ్తానన్నారు. ముఖ్యంగా శాప్ వెబ్‌సైటును డెవలప్ చేసి ఎప్పటికప్పుడు క్రీడాకారులకు అప్డేట్స్ ఇవ్వాలన్నారు. టెక్నాలజీని వాడుకుని పనిచేస్తే శాప్ మరింత పారదర్శకంగా పనిచేస్తుందన్నారు. అనంతరం శాప్ ఎండీ మాట్లాడుతూ సమీక్షించిన ప్రతీ అంశంపై, చైర్మన్ సూచనలను అమలు చేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో టీ.ఎస్.ఓ రమణమ్మ, ఈఈ సిద్దయ్య, ఎస్వోలు మహేష్, కోటేశ్వరరావు, సురేంద్ర, ఐటీ ఇంజనీర్ కిషోర్, సూపరింటెండెంట్లు మల్లీశ్వరి, వేణు తదితరులు పాల్గొన్నారు.



# ప్రణాళికాబద్ధంగా కాలువల్లో ఆక్రమణల తొలగింపు

- పేదలకు ప్రత్యామ్నాయం చూపించాకే పనులు
- నెల్లూరు నగర అభివృద్ధికి కట్టుబడి ఉన్నా
- ఎల్లప్పుడూ నగర ప్రజలకు అందుబాటులోనే
- మంత్రి నారాయణ స్పష్టీకరణ



నెల్లూరు(చైతన్యరథం): బుడమేరు ఆక్రమణల కారణంగా ఇటీవల విజయవాడ నగరం ముంపునకు గురైందని పురపాలకశాఖ మంత్రి పొంగూరు నారాయణ తెలిపారు. నెల్లూరు నగరంలో కాలువలను శనివారం మంత్రి నారాయణ పరిశీలించారు. ఈ సందర్భంగా నారాయణ మాట్లాడుతూ బుడమేరులో ఆక్రమణల తొలగింపునకు ఆపరేషన్ బుడమేరు ప్రారంభిస్తామన్నారు. అదేవిధంగా ఆపరేషన్ బుడమేరు తరహాలో నెల్లూరులోనూ ప్రణాళికా బద్ధంగా ఆక్రమణల తొలగింపు చేపడతామని తెలిపారు. నెల్లూరులో కాలువల ఆక్రమణలపై రెవెన్యూ,ఇరిగేషన్, మునిసిపల్ అధికారులతో నెల్లూరులో సమీక్ష నిర్వహించామని అన్నారు. పది రోజుల్లో వాస్తవ పరిస్థితులు అధ్యయనం చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశాలిచ్చాని తెలిపారు. తరువాత కాలువల్లో ఆక్రమణల తొలగింపు పనులు చేపడతామన్నారు. పార్టీలకు అతీతంగా నాయకులు సహకరించాలని.. ఆక్రమణల విషయంలో ఎవరినీ ఉపేక్షించబోమని మంత్రి నారాయణ స్పష్టం చేశారు. పారుదల కాలువలను ఆక్రమించున్న బడాబాబులు స్వచ్ఛందంగా ఖాళీ చేసి వెళ్లిపోవాలని మంత్రి హెచ్చరించారు. పేదలకు ఇబ్బంది లేకుండా ప్రత్యామ్నాయం చూపించి కాలువల పనులు చేస్తామన్నారు. గత చేదు అనుభవాలు, భవిష్యత్ ప్రయోజనాల దృష్ట్యా నెల్లూరులో ఇక ఆపరేషన్ బుడమేరు స్టార్ట్ చేస్తున్నామని, ఇందుకు సహకరించాలని కోరారు. అధికారులు పూర్తిగా నివేదికలు ఇచ్చిన తర్వాతమనే ఓ క్రమపద్ధతిలో తొలగింపు చర్యలు చేపడుతామన్నారు. ఇందుకు ప్రజలు కూడా సహకరించాలని మంత్రి కోరారు.

నెల్లూరులో కుటుంబసమేతంగా వెళ్లి ఆహ్లాదంగా పొందేందుకు స్థలాలు లేకుండాపోయాయన్నారు. 2014 నుంచి 2019 వరకు పార్కులను అభివృద్ధి చేశామని, నెక్లెస్‌రోడ్డును సైతం కొంతమేర అభివృద్ధి చేశామని, అయితే గత వైసీపీ ప్రభుత్వం వాటి నిర్వహణ మరచిపోవడంతో నేడు అధ్వానస్థితిలో ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. అయితే నేడు కూటమి ప్రభుత్వం ప్రజల ఆశీర్వాదంతో రావడంతో నెల్లూరు ప్రజల నగరాభివృద్ధి, ప్రజల ఆహ్లాదం కోసం ఎన్ని పార్కులైతే ఉన్నాయో వాటన్నిటీ అభివృద్ధి చేస్తామని మాటిచ్చారు. రూరల్ ప్రాంతంలో ఉన్న స్వర్ణాల చెరువును టూరిజం ప్లేస్‌గా చేయాలని నిర్ణయించుకున్నట్లు చెప్పారు. నగర పరిధిలో అయితే పినాకిని పార్కును తాను, మంత్రి ఆనం రామనారాయణరెడ్డి పరిశీలించామని, ఈ ప్రాంతాన్ని టూరిజం పార్కుగా అభివృద్ధి చేయడంతో పాటు బోటింగ్ ఏర్పాటు చేస్తామన్నారు. అన్నీ చేసేందుకు కొన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నాయన్నారు. గత పాలకుల తప్పిదాల వల్ల ఖజానా ఖాళీ కావడంతో ఏమీ చేయలేని పరిస్థితి ఏర్పడిందని తెలిపారు. అయిప్పటికీ ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా ఇచ్చిన మాట ప్రకారం అభివృద్ధి అంటే ఏమిటో చేసి చూపిస్తామని హామీ ఇచ్చారు. సీఎం చంద్రబాబు ఎల్లప్పుడూ అభివృద్ధినే కోరుకుంటారని, తద్వారా యువతకు భవిష్యత్ ఉంటుందని చెప్పారు.

## నా కనుసన్నల్లోనే పనులు

తనకెవరూ షాడో ఎమ్మెల్యేలు, మంత్రులు లేరని, అంతా తన కనుసన్నల్లోనే జరుగుతుందని మంత్రి నారాయణ స్పష్టం చేశారు. తనెప్పుడూ నెల్లూరు ప్రజలకు అందుబాటులోనే ఉంటానన్నారు. తనపై నమ్మకంతో ఓట్లు వేసి గెలిపించిన రెండు లక్షల 39 వేల మంది ప్రజల బాధ్యత నాపై ఉందని, దానికి అనుగుణంగా అంకితభావంతో పని చేసేందుకు తానెప్పుడు సిద్ధంగానే ఉంటానన్నారు. ఇటీవల వరదల వల్ల ఇబ్బందులు పడ్డ ప్రజలను ఆదుకునేందుకు విజయవాడలో 21 రోజులు ఉండాల్సి వచ్చిందని తెలిపారు. దాంతో ఎవరో అవగాహన లేనివారు మంత్రి ఎక్కడ అంటూ ఓ వీడియో విడుదల చేశారు. షాడో ఎమ్మెల్యే, షాడో మంత్రి అంటూ పిచ్చి విమర్శలు చేశారు. ప్రజలకు నిజాలేమిటో తెలుసని, తనపై నమ్మకంతో ఓట్లు వేసి గెలిపించిన ప్రజల కోసం పనిచేసేందుకు తానెప్పుడు సిద్ధంగానే ఉంటానని మంత్రి నారాయణ స్పష్టం చేశారు.

## నిరంతరం నాణ్యమైన విద్యుత్ సరఫరా

నెల్లూరు నగర నియోజకవర్గ పరిధిలోని 5వ డివిజన్ బోడిగాడితోటలో రూ.3.60కోట్ల వ్యయంతో నూతనంగా నిర్మించిన విద్యుత్ ఉపకేంద్రాన్ని ఆ శాఖ అధికారులు,టీడీపీ శ్రేణులతో కలిసి మంత్రి నారాయణ అట్టహాసంగా ప్రారంభించారు. సబ్‌స్టేషన్ వద్దకు చేరుకున్న మంత్రికి... అధికారులు, సిబ్బంది ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు. తదనంతరం లాంచనంగా స్విచ్ ఆన్ చేసి విద్యుత్ సబ్‌స్టేషన్‌ను మంత్రి నారాయణ ప్రారంభించారు. విద్యుత్‌శాఖ అధికారులకు, సిబ్బందికి పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక నాణ్యమైన విద్యుత్‌ను ఎల్లవేళలా ప్రజలకు అందజేస్తామన్న హామీ మేరకు రాష్ట్ర వ్యాప్తంగా నూతన విద్యుత్ సబ్‌స్టేషన్లను ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. ఇందులో భాగంగా నెల్లూరు 5వ డివిజన్ బోడిగాడి తోటలో రూ.3.60 కోట్ల నిధులతో నూతనంగా నిర్మించిన విద్యుత్ సబ్‌స్టేషన్‌ను ప్రారంభించామన్నారు. ఈ సబ్‌స్టేషన్ ఏర్పాటు ద్వారా పరిసర ప్రాంతాల్లోని సుమారు ఆరు వేల నివాసాలకు, వివిధ సముదాయాలకు నాణ్యమైన విద్యుత్‌ను అంతరాయం లేకుండా సరఫరా చేసేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. విద్యుత్ సరఫరాలో ఎక్కడా ఎలాంటి లోటుపాట్లు లేకుండా చర్యలు తీసుకోవాలని ఆ శాఖ అధికారులకు మంత్రి నారాయణ సూచించారు.

ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ రూప్‌కుమార్ యాదవ్, నారాయణ విద్యాసంస్థల జీఎం విజయభాస్కర్‌రెడ్డి, టీడీపీ నగర అధ్యక్షుడు మామిడాల మధు, విద్యుత్‌శాఖ ఎస్‌ఈ విజయన్, టౌన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీధర్, విద్యుత్ శాఖాధికారులు పరంధామయ్య, సునీల్, విజయ్‌కుమార్, శివ, తదితరులు పాల్గొన్నారు.

## రాజేంద్రప్రసాద్ కుమార్తె మరణంపట్ల సీఎం విచారం

**ఎక్స్ పోస్టులో సానుభూతి ప్రకటించిన చంద్రబాబు**

అమరావతి (చైతన్య రథం): సీనియర్ నటుడు రాజేంద్రప్రసాద్ కుమార్తె గాయత్రి గుండెపోటుతో మరణించారనే వార్త నన్ను తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది. చిన్న వయసులోనే



అకాల మరణానికి గురికావడం అత్యంత దురదృష్టకరం. ఈ విషాద సమయంలో ఆ కుటుంబానికి నా ప్రగాఢ సానుభూతిని తెలియచేస్తున్నాను. గాయత్రి ఆత్మకు శాంతి చేకూర్చాలని దేవుడిని కోరుకుంటున్నాను' అంటూ ముఖ్యమంత్రి చంద్రబాబు ఎక్స్ వేదికపై సానుభూతి ప్రకటించారు. నటుడు రాజేంద్రప్రసాద్ ఇంట విషాదం నెలకొన్న విషయం తెలిసిందే. ఆయన కుమార్తె గాయత్రి (38) ఛాతీలో నొప్పితో హైదరాబాద్‌లో చికిత్స తీసుకుంటూ తుదిశ్వాస వదిలారు. పలువురు సినీ ప్రముఖులు రాజేంద్రప్రసాద్‌ను పరామర్శించి ధైర్యం చెప్పారు.

# నిరుద్యోగ యువతకు మంచి రోజులు

- సీఎం చంద్రబాబు ఆదేశాల మేరకు డీఎస్సీ కోచింగ్ కేంద్రాలు
- పెనుకొండలో ఉచిత కోచింగ్ సెంటర్ ప్రారంభ కార్యక్రమంలో మంత్రి సవిత



పెనుకొండ(చైతన్యరథం): బడుగు, బలహీనవర్గాల యువత పోటీ పరీక్షల్లో రాణించేందుకు సీఎం చంద్రబాబు ఆదేశాల మేరకు బీసీ స్టడీ సర్కిళ్ల ఆధ్వర్యంలో కోచింగ్ సెంటర్లను ఏర్పాటు చేస్తున్నామని బీసీ సంక్షేమ, చేనేత, జౌళిశాఖల మంత్రి సవిత తెలిపారు. శ్రీసత్యసాయి జిల్లాలో నియోజకవర్గ కేంద్రం పెనుకొండ పట్టణ కేంద్రంలో బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఉచిత డీఎస్సీ శిక్షణ కేంద్రాన్ని మంత్రి సవిత శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి సవితమ్మ మాట్లాడుతూ బాబుతోనే జాబు అన్న యువత నమ్మకాన్ని నెరవేర్చేదిశగా ముఖ్యమంత్రి చంద్రబాబు అడుగులేస్తున్నారన్నారు. అందులో భాగంగానే సీఎంగా బాధ్యతగా చేపట్టిన రోజే 16,457టీచర్ పోస్టుల భర్తీకి మెగా డీఎస్సీ నోటిఫికేషన్‌పై చంద్రబాబు సంతకం చేశారన్నారు. ఐదేళ్లలో 20లక్షల ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలన్న లక్ష్యంతో సీఎం చంద్రబాబు నిరంతరం కృషి చేస్తున్నారన్నారు. బడుగు, బలహీనవర్గాల వారు పోటీ పరీక్షల్లో రాణించాలనే సదుద్దేశంతో వారి కోసం బీసీ స్టడీ సర్కిళ్ల ద్వారా కోచింగ్ సెంటర్లు పెట్టాలని సీఎం చంద్రబాబు నిర్ణయించారు. ఈ మేరకు రాష్ట్రవ్యాప్తంగా డీఎస్సీ కోచింగ్ కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామని మంత్రి సవిత తెలిపారు.

ఉమ్మడి అనంతపురం జిల్లాకు సంబంధించి అనంతపురంలో బీసీ స్టడీ సర్కిల్ ఉంది. అక్కడే డీఎస్సీ కోచింగ్ సెంటర్ నిర్వహిస్తున్నారు. అంత దూరం వెళ్లాలంటే ఇక్కడి వారికి దూరాభారంతో పాటు ఆర్థికంగా కూడా ఎంతో కష్టంతో కూడుకున్న పని. ఇదే విషయం సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లగానే సత్యసాయి జిల్లాకు డీఎస్సీ కోచింగ్ సెంటర్ మంజూరు చేశారు. దీంతో అందరికీ అందుబాటులో ఉండేలా జిల్లాకు మధ్యలో పెనుకొండలో డీఎస్సీ కోచింగ్ సెంటర్ ఏర్పాటుచేశాం. అదేవిధంగా ఒక్కో అభ్యర్థికి నెలకు రూ.1500స్టైపండ్‌గా ఇవ్వనున్నాం. ఇది కాకుండా మరో రూ.1000లు పుస్తకాల కోసం అందిస్తున్నాం. 2నెలల పాటు డీఎస్సీ కోచింగ్ ఇవ్వనున్నారు. నిరుద్యోగ యువకులు ఈ సదవకాశాన్ని వినియోగించుకోవాలి. గడిచిన ఐదేళ్లలో అన్ని వ్యవస్థల మాదిరిగా బీసీ స్టడీ సర్కిళ్లు కూడా నిర్వీర్యమయ్యాయి. చంద్రబాబు సీఎం అయ్యాక బీసీ స్టడీ సర్కిళ్లను బలోపేతం చేస్తున్నారు.బీసీ నిరుద్యోగ బిడ్డలను అన్ని పోటీ పరీక్షలకు సిద్ధం చేసేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నాం. భవిష్యత్తులో నోటిఫికేషన్లతో సంబంధం లేకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగాలకు ఉచిత కోచింగ్ ఇస్తాం. గత ఐదేళ్ల వైసీపీ పాలనలో విద్యావ్యవస్థ నాశనమైంది. గడిచిన అయిదేళ్లు బడుగు, బలహీనవర్గాల విద్యార్థులకు విదేశీవిద్యకు దూరమయ్యారు.జగన్‌పాలనలో బీసీ హాస్టళ్ల పరిస్థితి మరింత దారుణంగా మారింది. కనీస వసతులు కూడా కల్పించలేదు. కొత్త హాస్టళ్లు, కొత్త భవనాలు నిర్మించలేదు. చివరికి మరమ్మతుల కూడా నిధులివ్వలేదు. ఇదే విషయం ఇటీవల జరిగిన సమీక్ష సమావేశంలో సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లగా, మరమ్మతులకు నిధులు మంజూరు చేశారు. కొత్త హాస్టళ్లను మంజూరు చేశారు. ఇటీవలే పెనుకొండలో ఎంజేపీ బాలికల హాస్టల్‌ను ప్రారంభించామని మంత్రి సవిత తెలిపారు. శిక్షణ తీసుకుని అభ్యర్థులు డీఎస్సీ పరీక్షను బాగా రాసి ఉపాధ్యాయులుగా ఎంపిక కావాలని అందరికీ మంత్రి సవిత శుభాకాంక్షలు తెలియచేశారు. ఈకార్యక్రమంలో బీసీ సంక్షేమశాఖ అధికారులు, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వచ్చే జూన్‌కి అందుబాటులోకి కొత్త టెర్మినల్

- ఎంపి కేశినేని శివనాథ్ వెల్లడి
- గన్నవరం విమానాశ్రయంలో ఎయిర్‌పోర్ట్ అడ్వైజరీ కమిటీ సమావేశం
- క్యాబ్, బస్సు సర్వీస్‌లు ఏర్పాటు చేయాలని సూచన



విజయవాడ (చైతన్యరథం): విజయవాడ ఎయిర్ పోర్ట్‌లో ఇంటిగ్రేటెడ్ టెర్మినల్‌ను వచ్చే ఏడాది జూన్ నాటికి అందుబాటులోకి తీసుకువస్తామని ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) చెప్పారు. కొత్త టెర్మినల్ నిర్మాణానికి సంబంధించి 2025 జనవరి నాటికి కాంక్రీట్ పనులు పూర్తి అవుతాయన్నారు. ఇతర పనులు పూర్తి చేసి జూన్ నాటికి నూతన టెర్మినల్ భవనాన్ని అందుబాటులోకి తీసుకువస్తామన్నారు. గన్నవరంలోని విజయవాడ అంతర్జాతీయ విమానా శ్రయంలో శనివారం ఎయిర్‌పోర్ట్ అడ్వైజరీ కమిటీ (ఏఏసీ) సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఏఏసీ చైర్మన్, మచిలీపట్నం ఎంపీ వల్లభనేని బాలశౌరితో కలిసి, ఏఏసీ వైస్ చైర్మన్ కేశినేని చిన్ని పాల్గొన్నారు.

ప్రయాణికులకు మెరుగైన సదుపాయాలతోపాటు కొత్త టెర్మినల్ నిర్మాణ పనులు మరింత వేగవంతం చేసేందుకు తీసుకోవాల్సిన చర్యలపై ఈ సమావేశంలో చర్చించారు. పనుల్లో మరింత పురోగతి సాధించేలా ప్రతి వారం రివ్యూ మీటింగ్ నిర్వహించాలని నిర్ణయం తీసుకున్నారు.

ఈ సమావేశం అనంతరం ఎంపీ కేశినేని శివనాథ్ మీడియాతో మాట్లాడుతూ ఎన్డీయే కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రారంభించిన విమాన సర్వీసులన్నీ ఫుల్ ఆక్యుపెన్సీతో నడుస్తున్నాయని తెలిపారు. అలాగే దేశంలోని పుణ్యక్షేత్రాలు, వాణిజ్య నగరాలకు కనెక్టివిటీ పెంచేందుకు కృషి చేయాలని ఎయిర్‌పోర్ట్ అథారిటీ కమిటీకి లేఖ రాశామన్నారు. కొత్త టెర్మినల్‌లో వున్న సమస్యలపై పోలీస్‌శాఖ, రెవెన్యూ శాఖ సంయుక్తంగా సమీక్ష జరిపి పరిష్కరిస్తారని చెప్పారు.

అలాగే విమానాశ్రయంలో ప్రయాణికుల సౌకర్యార్థం క్యాబ్ సర్వీసులు అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. క్యాబ్ సర్వీస్‌లు లేక దూర ప్రాంతాల నుంచి వచ్చే ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారని, కొత్త టెర్మినల్ అందుబాటులోకి వచ్చే నాటికి ఎయిర్‌పోర్ట్ నుంచి ప్రయాణికులకి క్యాబ్ సర్వీసులు అందుబాటులో తీసుకురావాలని ఎయిర్‌పోర్ట్ డైరెక్టర్ లక్ష్మీకాంత్‌రెడ్డికి సూచించారు. అలాగే ప్రజల సౌకర్యం కోసం సంబంధిత అధికారులతో మాట్లాడి ఆర్టీసీ బస్సు సర్వీసు నడిపే విధంగా కృషి చేయాలన్నారు.

అమరావతి రాజధానిలో వున్న ఏకైక విమానాశ్రయ అభివృద్ధిపై ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రత్యేక దృష్టి పెట్టారన్నారు. కేంద్ర పౌరవిమానాయాన శాఖ మంత్రి రామ్మోహన్‌నాయుడు బాధ్యతలు చేపట్టిన తర్వాత ఇక్కడ నుంచి దేశంలోని పలు ప్రాంతాలకు విమాన సర్వీసులు పెరగటంతో పాటు కనెక్టివిటీ పెరిగిందన్నారు. జూన్ తర్వాత అందుబాటులోకి వచ్చే కొత్త టెర్మినల్ ప్రయాణికుల అవసరాల తీర్చటమే కాకుండా.. విదేశీ ప్రయాణికులు మెచ్చే విధంగా వుండబోతున్నట్లు చెప్పారు. రాబోయే ఐదేళ్లలో విజయవాడ విమానాశ్రయాన్ని దేశంలోనే మొదటి పది విమానాశ్రయాల్లో ఒక్కటిగా తీర్చిదిద్దటమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నట్లు ఎంపీ కేశినేని శివనాథ్ తెలిపారు.

### కనెక్టివిటీ పెంచుతాం: ఎంపీ బాలశౌరి

అంతకుముందు ఏఏసీ చైర్మన్, ఎంపీ బాలశౌరి మాట్లాడుతూ కొత్త టెర్మినల్ నిర్మాణ పనులు మరింత వేగవంతం చేయాలని కాంట్రాక్టర్లకు, అధికారులకు ఆదేశాలిచ్చామన్నారు. అలాగే పలు ప్రాంతాలకు కనెక్టివిటీ పెంచే విషయం కూడా చర్చించినట్లు తెలిపారు. విమానాశ్రయంలో తాగునీటి సమస్య వుంది..ఆ సమస్యను తీర్చేందుకు కృష్ణ, గోదావరి నీలు తెచ్చే అంశం కూడా చర్చించినట్లు చెప్పారు. ఇక్కడ నుంచి దుబాయ్‌కి ఎమిరెట్స్ విమాన సర్వీసులు ప్రారంభించాలని కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు కోరారన్నారు. 2029 నాటికి విజయవాడ ఎయిర్‌పోర్ట్ నుంచి న్యూయార్క్‌కి డైరెక్ట్ విమాన సర్వీసు ప్రారంభించాలనే లక్ష్యంతో పనిచేస్తున్నట్లు తెలిపారు.

ఈ కార్యక్రమంలో కృష్ణా జిల్లా కలెక్టర్ బాలాజీ, కృష్ణా జిల్లా ఎస్పీ ఆర్.గంగాధర్, కమిటీ సభ్యులు బాలగంగాధర్, పొట్లూరి బసవరాజు, ముప్పా గోపాల కృష్ణ, షేక్ మొహిద్దీన్, జోగులాంబ, పుట్టగుంట వెంకట సతీష్‌లతోపాటు సంబంధితశాఖల అధికారులు పాల్గొన్నారు.

# రివర్స్ టెండరింగ్ పేరుతో నెయ్యి నాణ్యతను భ్రష్టు పట్టించారు

- వైసీపీ ప్రభుత్వ పాపాలు తవ్వినకొద్దీ బయటపడుతున్నాయి
- కొనుగోళ్లలో సిండికేట్‌తో రూ.250 కోట్ల కమీషన్లు నొక్కారు
- పాల ధర పెరుగుతుంటే నెయ్యి ధర ఎలా తగ్గుతుంది?
- ప్రతి మూడు నెలలను ధరల్లో తేడాలు ఎందుకొచ్చాయి?
- కేవలం కొన్ని కంపెనీలకే టెండర్లు ఎలా కట్టబెట్టారు?
- రాష్ట్రంలో డెయిరీలు జగన్‌రెడ్డి కళ్లకు కనిపించలేదా?
- లడ్డూల వ్యవహారంలో ఇంత జరుగుతున్నా ధర్మారెడ్డి ఎక్కడ?
- వై.వి.సుబ్బారెడ్డికి, రివర్స్ టెండర్లకు మధ్య లాలూచీ ఏంటి?
- అర్హత లేని ఏఆర్ డెయిరీకి టెండర్లు ఎందుకు కట్టబెట్టారు?
- దేవుడి మీద భక్తి ఉంటే ఈ ప్రశ్నలకు సమాధానం చెప్పండి
- టీడీపీ అధికార ప్రతినిధి నీలాయపాలెం విజయ్‌కుమార్



అమరావతి(చైతన్యరథం): గత ప్రభుత్వ హయాంలో రివర్స్ టెండరింగ్ పేరుతో కొన్ని సంస్థలతో కుమ్మక్కై శ్రీవారి ప్రసాదానికి ఉపయోగించే నెయ్యి నాణ్యతను భ్రష్టు పట్టించా రని, ట్రేడింగ్ చేసే నార్త్ ఇండియా సంస్థలకు మాత్రమే టెండర్లు కట్టబెట్టారని టీడీపీ అధికార ప్రతినిధి నీలాయపాలెం విజయ్‌కుమార్ విమర్శించారు. పాల ధర పెరుగుతుంటే నెయ్యి ధర ఎలా తగ్గుతుందో వైసీపీ నేతలు చెప్పాలని ప్రశ్నించారు. మంగళగిరి టీడీపీ కేంద్ర కార్యాలయంలో శనివారం విలేకరుల సమావేశంలో వైసీపీ నేతల అక్రమాలను ఎండ గట్టారు.

ఐదేళ్ల వైసీపీ ప్రభుత్వ హయాంలో కేవలం తొమ్మిది సంస్థలు మాత్రమే బిడ్లు వేశారని, వాటిలో 5-6 సంస్థలకు టెండర్లు కట్టబెట్టారని ధ్వజమెత్తారు. వైసీపీ ప్రభుత్వంలో కేవలం కొన్ని సంస్థలకే ఏళ్ల తరబడి అవకాశం కల్పించారు. రాష్ట్రంలో ఉన్న అనేక ప్రముఖ డెయిరీలను కాదని, అసలు ఉత్పత్తి సామర్థ్యం లేని ఏఆర్ డెయిరీకి టెండర్లు కట్టబెట్టారు. దొడ్ల, తిరుమల, విజయ, సంగం డెయిరీలు ఇవేమీ జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వానికి కనిపిం చలేదా? అని ప్రశ్నించారు.

### టెండరు డ్రామాలతో అడ్డగోలుగా దోచేశారు

వైసీపీ ప్రభుత్వ హయాంలో నిసిగ్గుగా స్వామివారి ప్రసాదాన్ని కల్తీ చేసిన పాపాలు తవ్వినకొద్దీ బయటపడుతున్నాయి. దేశం మొత్తం మీద నెయ్యి తయారు చేసేది ఉత్తరాదికి చెందిన కేవలం 5-6 సంస్థలే అన్న రీతిలో ఆటుకులు బిటుకులు మార్చిడిలాగా కేవలం ఒక ఐదారు మందికే ఎల్1, ఎల్2, ఎల్3 టెండర్లు కట్టబెట్టారు.

వైసీపీ హయాంలో టీటీడీ నెయ్యి టెండర్ సిస్టం ఎంత లోపభూయిష్టంగా ఉందో, ఎంత అసహ్యకరంగా మార్చారో, ఎంత గోల్ మాల్ చేశారో పరిశీలిస్తే పుంకానుపుంకాలుగా బయటకు వస్తున్నాయి. రివర్స్ టెండర్ అనే డ్రామాలతో అప్పటి టీటీడీ బోర్డు పెద్దలు అడ్డంగా దోచేశారు. టెండర్లు దక్కించుకున్న ఉత్తరాది సంస్థలు మార్కెట్ రేట్ కంటే 40-50 శాతం రేటు తగ్గించి ఎలా సరఫరా చేశారు? జగన్‌రెడ్డి ప్రభుత్వంలో ఈ వ్యవహారంలో టీటీడీ పెద్దలకు కమీషన్లు ముట్టాయి. అంతేకాకుండా ఆంధ్ర-తెలంగాణ రైతుల కో ఆపరేటివ్‌ని ఉద్దేశపూర్వకంగా పక్కనపెట్టారు. కమీషన్లు ఇచ్చుకోలేక రివర్స్ టెండరింగ్‌కు భయపడి ప్రముఖ కంపెనీలన్నీ పారిపోయాయనేది వాస్తవం. అన్ని రంగాలలో రివర్స్ అని ఏ విధంగా అయితే దోచేశారో టీటీడీలో కూడా రివర్స్ టెండరింగ్ ఉపయోగించుకుని అప్పటి టీటీడీ చైర్మన్లు, ఈవోలు కోట్లు దండుకున్నారు. టీటీడీ నెయ్యి వ్యవహారంలో టీటీడీ పెద్దలంతా కలిసి ఒక సిండికేట్ లాగా మారి ఐదేళ్ల పాటు దోపిడీ డ్రామా నడిపారు.

### ఒక్క కంపెనీకి కూడా కోఆపరేటివ్ చరిత్ర లేదు

ఏటా టీటీడీలో 52 లక్షల కిలోల నెయ్యి కొనుగోలు జరుగుతుంటే కేవలం 15 సంస్థలే వైసీపీ ఐదేళ్ల పాలనలో టెండర్లు వేశారు. వాటిలో కూడా నాలుగు ఆంధ్ర డెయిరీలు, ఒక కర్ణాటక డెయిరీ ఈ టెండర్ల గోల్‌మాల్ తట్టుకోలేక తప్పుకున్నాయి. వైసీపీ పాలన మొత్తంలో టీటీడీ నెయ్యి టెండర్లు ఎక్కువగా ప్రీమియం, ఆల్ఫా, మల్ గంగా ఏఆర్ డెయిరీ, ఆంధ్రప్రదేశ్‌కు చెందిన వైష్ణవి ఈ నాలుగు సంస్థలకు మాత్రమే దక్కింది. గత ఐదేళ్లలో రూ.1000 కోట్లకు పైగా టీటీడీ కొనుగోళ్లలో ఈ సిండికేట్‌కు సుమారు రూ.250 కోట్లు కమీషన్లు ముట్టాయి. వైసీపీ ప్రభుత్వంలో టెండర్లు దక్కించుకున్న ఒక్క కంపెనీకి కూడా కో-ఆపరేటివ్ చరిత్ర లేదు. అన్నీ ట్రేడింగ్ కంపెనీలే... వైసీపీ వాళ్లకు రైతులంటే పదదు వాళ్ల నుంచి కమీషన్లు ముట్టవు కాబట్టే ట్రేడింగ్ కంపెనీలకు కట్టబెట్టారని ధ్వజమెత్తారు.

### నెయ్యిలో రివర్స్ టెండరింగ్ అంతా బోగస్

వైసీపీ ప్రభుతంలో పాల రేటు పెరుగుతుంటే నెయ్యి రేటు ఎలా తగ్గుతుంది? అసూ హ్యంగా కిలోకు 70 నుంచి 80 రూపాయలు తగ్గిపోయింది. గత ఐదేళ్లలో కేవలం 9 సంస్థలకే ప్రాధాన్యం ఇవ్వాల్సిన అవసరం ఏమిటని ప్రశ్నించారు. ఆ సంస్థల వివరాలను వెల్లడించారు.

### గత ఐదేళ్లలో టెండర్లలో ప్రాధాన్యం ఇచ్చిన కంపెనీలు

1.ప్రీమియం అగ్రో ఫుడ్స్ - రాయబరేలి, ఉత్తరప్రదేశ్
2.ఇందాపూర్ డెయిరీ మిల్క్ ప్రొడక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ - మహారాష్ట్ర
3.మల్‌గంగ అగ్రిప్రోడక్ట్స్ ప్రైవేట్‌లిమిటెడ్-మహారాష్ట్ర
4.ఆల్ఫాబెట్ ప్రోడక్ట్స్- ఉత్తరప్రదేశ్
5.బోలేబాబా ఆర్గానిక్ మిల్క్ ప్రైవేట్ లిమిటెడ్-ఉత్తరప్రదేశ్
6.దౌజీ మిల్క్ ప్రొడక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్-రాజస్థాన్
7.జై శ్రీగాయత్రి మిల్క్ ప్రోడక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్-మధ్యప్రదేశ్
8.కృపారం డైరీ ప్రైవేట్ లిమిటెడ్ ఉత్తర ప్రదేశ్
9.ఏఆర్ డైరీ ఫుడ్ ప్రొడక్ట్స్ లిమిటెడ్ తమిళనాడు

### ఈ ప్రశ్నలకు సమాధానం చెబుతారా జగన్‌రెడ్డి?

కేవలం కొన్ని కంపెనీలకే ఎందుకు ప్రాధాన్యం ఇచ్చారు? లోకల్ కేటగిరీలో కేవలం వైష్ణవి తప్పితే ఇతర డెయిరీలు కనిపించలేదా? నిబంధనలను ఇష్టానుసారం మార్చి అర్హత లేని ఏఆర్ డెయిరీకి టెండర్లు ఎందుకు కట్టబెట్టారు? వైసీపీ హయాంలో సుమారు ప్రతి మూడు నెలలను నెయ్యి ధరల్లో తేడాలు ఎందుకొచ్చాయి? కేవలం మహారాష్ట్ర, ఉత్తర ప్రదేశ్ సంస్థలకే ఎందుకు టెండర్లు ఇచ్చారు? మీకు అందిన ముడుపులు ఎంత? దేశ వ్యాప్తంగా లడ్డూ వ్యవహారంలో ఇంత గందరగోళం నడుస్తుంటే అప్పటి ఈవో ధర్మారెడ్డి ఎక్కడ? వై.వి. సుబ్బారెడ్డికి, రివర్స్ టెండర్లకు మధ్య ఉన్న లాలూచీ ఏంటి? జగన్‌రెడ్డి, సుబ్బారెడ్డి, ధర్మారెడ్డి, కరుణాకర్ రెడ్డికి నిజంగా దేవుడి మీద భక్తి ఉంటే పై ప్రశ్నలకు సమాధానం చెప్పాలి?

### రివర్స్ టెండరింగ్‌లో తేడాలు

| తేదీ | సంస్థ | బిడ్ | రివర్స్ టెండర్ | కిలోలు |
|---|---|---|---|---|
| నవంబర్ 2019 | ప్రీమియం | 440 | 426 | - |
| నవంబర్ 2019 | వైష్ణవి | 375 | 373.12 | 4,50,000 |
| నవంబర్ 2020 | ప్రీమియం | - | 325 | 6 లక్షలు |
| నవంబర్ 2020 | ఆల్ఫా | 405 | 326.75 | - |
| జనవరి 2021 | ప్రీమియం | 462 | 392 | 10 లక్షల పైనే |
| జనవరి 2022 | ప్రీమియం | 418 | 329 | - |
| జనవరి 2022 | బోలేబాబా | - | 331 | 7 లక్షల పైనే |
| జూన్ 2022 | ఆల్ఫా | 475 | 467 | 7 లక్షల పైనే |
| జూన్ 2022 | ప్రీమియం | 470 | - | - |
| సెప్టెంబర్ 2022 | మల్ గంగా | 551 | 496.96 | 10 లక్షలు |
| ఏప్రిల్ 2023 | ఆల్ఫా | 610 | 424 | 20 లక్షల పైనే |

## కార్యకర్తల సమష్టి కృషి ఫలితమే రావులపాలెం మండలంలో పార్టీ మెజారిటీ

● మండల పార్టీ సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే సత్యానందరావు



కొత్తపేట (చైతన్యరథం): కార్యకర్తల సమష్టి కృషి ఫలితంగానే చరిత్రలో ఎన్నడూ లేని విధంగా రావులపాలెం మండలంలో తెలుగుదేశం పార్టీ ఎన్నికలలో మెజారిటీ సాధించిన కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు.రావులపాలెం-వెదిరేశ్వరం రోడ్డులోని కాపు కళ్యాణ మండపంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గుత్తుల పట్టాభిరామయ్య అధ్యక్షతన జరిగిన రావులపాలెం మండల తెలుగుదేశం పార్టీ విస్తృత స్థాయి సమావేశంలో సత్యానందరావు, కెవి సత్యనారాయణరెడ్డి, ఆకుల రామకృష్ణ, చిలువూరి సతీష్‌రాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సత్యానందరావు మాట్లాడుతూ... మొన్న జరిగిన ఎన్నికల్లో జనసేన, భాజపా పార్టీలతో కలిసి చేసిన పోరాటం వల్లే ఏ ఎన్నికలలో రాని విధంగా మెజారిటీ వచ్చిందని చెప్పారు. ఇందుకోసం కృషి చేసిన ప్రతి కార్యకర్తకు అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జక్కంపూడి వెంకటస్వామి, కాసా సాగర్, మేడపాటి కాసురెడ్డి, మసభత్తుల ఆనందరావు, కేతా శ్రీను, మైగపుల తేజ, సిద్ధిరెడ్డి శ్రీను, గంట సుబ్బారావు, సవరపు శ్రీను, కొనాల అంబేద్కర్, నూకపెయి రమేష్, దునేపూడి దుర్గ, కోట వెంకటేశ్వరరావు, వెలగలా శ్రీనివాసరెడ్డి, కొప్పిశెట్టి ప్రసాద్, పడాల బుల్లి కొండారెడ్డి, నందం వీర వెంకటసత్యనారాయణ, రెహ్మతుల్లా, సర్పంచులు, ఎంపిటిసిలు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పాడిపంటలు సమృద్ధిగా పండాలంటూ పెన్నమ్మకు మంగళహారతి!

●గంగమ్మకు పసుపు కుంకుమ, పూలను సమర్పించి స్వాగతం పలికిన ఎమ్మెల్యే కాకర్ల సురేష్



ఉదయగిరి (చైతన్యరథం): మెట్ట ప్రాంతమైన ఉదయగిరి నియోజకవర్గంలో కాలు మోపిన పెన్నమ్మకు పాడిపంటల సమృద్ధిగా పండాలని కోరుకుంటూ టీడీపీ ఎమ్మెల్యే కాకర్ల సురేష్ పసుపు కుంకుమ, పూలు, చీర సమర్పించి కొబ్బరికాయ కొట్టి మంగళ హారతి ఇచ్చి స్వాగతం పలికారు. గత నెల 28వ తేదీ దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డిని కలిసి ఉదయగిరి ప్రాంతానికి 700 క్యూసెక్కుల నీరు కోరడంతో సోమశిల ఎస్ఈ ద్వారా ఉత్తర కాలువకు నీటిని విడుదల చేయించారు. ఆ నీరు మర్రిపాడు, అనంతసాగరం, ఆత్మకూరు, ఏఎస్‌పేట, కలిగిరి, కొండాపురం మీదుగా రాళ్లపాడు ప్రాజెక్టుకు చేరుకుంటుంది. ఈ సందర్భంగా ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ స్థానిక మండల నాయకులు మరియు రైతులతో కలిసి ఉత్తర కాలువ ద్వారా నీరు ప్రవహిస్తున్న జిర్రావారిపాలెం ప్రాంతంలో అర్చకులచే ప్రత్యేక పూజలు నిర్వహించి పెన్నమ్మకు మంగళహారతి ఇచ్చారు. గంగమ్మ నిరంతరాయంగా మెట్ట ప్రాంతంలో ప్రవహిస్తూ ఈ ప్రాంతాన్ని పాడిపంటలతో సస్యశ్యామలం చేయాలని వేడుకున్నారు. ఈ సందర్భంగా ఆ ప్రాంత రైతులు ఉత్తర కాలువకు కల్వర్టు ఏర్పాటు చేస్తే సుమారు 500 ఎకరాలులోకి వెళ్ళి సాగు చేయుటకు సులభతరంగా ఉంటుందని తెలియజేశారు. తప్పకుండా అధికారులతో మాట్లాడి కల్వర్టు ఏర్పాటు చేయించుటకు కృషి చేస్తానని రైతులకు హామీ ఇచ్చారు. కావలి దుత్తలూరు హైవే రోడ్డుకు ఇరువైపులా జిర్రావారిపాలెం వద్ద డ్రైనేజీ ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే గారికి తెలపగా, హైవే కాంట్రాక్టర్ తో మాట్లాడి డ్రైనేజీ ఏర్పాటుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో కలిగిరి మండల కన్వీనర్ బిజ్జం కృష్ణారెడ్డి, చీమల తాతయ్య, బాసం నరసింహ నాయుడు, బొల్లినేని వెంకట రామారావు, వెంగప్ప నాయుడు, కాకుమహేష్, మన్నేటి వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అబద్ధాల పోటీలో జగనే నెంబర్‌వన్ : గన్నే ప్రసాద్



విజయవాడ (చైతన్యరథం): తిరుమల లడ్డూ ప్రసాదం కల్తీ వ్యవహారంపై సుప్రీం కోర్టు ఇచ్చిన ఆదేశాలను భక్తులందరూ స్వాగతిస్తున్నారని, విచారణలో సీబీఐ, ఫుడ్‌సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్ అధికారులు, ఏపీ పోలీసులను సిట్‌లో చేర్చి సుప్రీంకోర్టు సిట్‌ను మరింత బలోపేతం చేయడం హర్షణీయమని టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి గన్నే ప్రసాద్ వ్యాఖ్యానించారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ...'నెయ్యి కల్తీపై సీబీఐ విచారణ కావాలని గగ్గోలు పెట్టిన జగన్... నేడు సిట్టూ లేదు.. బిట్టు లేదంటూ బేలగా వ్యాఖ్యానించడం చూస్తుంటే తప్పు జరిగిందటానికి నిదర్శనం. జగన్‌రెడ్డి బ్యాచ్ కల్తీ చేసిన తిరుమల లడ్డూ గురించి విస్తుగొలిపే విషయాలు నేషనల్ మీడియాలో దేశమంతా తెలిసింది. నిబంధనలు మార్చి అసలునెయ్యి ఉత్పత్తి సామర్థ్యం కూడా లేని ఏఆర్ డైరీకి నెయ్యి టెండర్ కట్టబెట్టిన జగన్ అండ్ కో తిరుపతి జిల్లాలోని పునబాక వద్ద ఉన్న శ్రీవైష్ణవి డెయిరీ నుంచి ఏ ఆర్ డైరీ నెయ్యి కొని, టీటీడీకి సప్లై చేసింది. పోనీ వైష్ణవి డెయిరీ ఉత్పత్తి చేసిందా అంటే అదీ కాదు. ఉత్తరాఖండ్‌లోని రూర్కీ జిల్లాలో ఉన్న భోలేబాబా ఆర్గానిక్ డెయిరీ నుంచి వైష్ణవి డెయిరీ నెయ్యి కొని, దాన్ని తిరుపతికి 500 కిలో మీటర్ల దూరంలోని ఏఆర్ డెయిరీకి సరఫరా చేసింది. అవే ట్యాంకర్లను ఏఆర్ డెయిరీ వేరే ఇన్‌వాయిస్‌లతో తిరుమలకు పంపింది. భోలేబాబా డెయిరీ నుంచి వైష్ణవి డెయిరీ కిలో నెయ్యిని రూ.355కి కొని.. ఏఆర్ డెయిరీకి రూ.318.57కి ఇచ్చింది. అదే నెయ్యిని, అవే ట్యాంకర్లలో ఏఆర్ డెయిరీ టీటీడీకి కిలో రూ.319.80కి సరఫరా చేసింది. అంటే వైష్ణవి డెయిరీ ప్రతి కిలో నెయ్యికి రూ.36.43 నష్టాన్ని భరిస్తూ ఏఆర్ డెయిరీకి అమ్మగా.. ఏఆర్ డెయిరీ కిలోకి కేవలం రూ.1.23 లాభం వేసుకుని టీటీడీకి సరఫరా చేసింది. దీన్ని బట్టి ఈ కల్తీ నెయ్యి విషయంలో జగన్‌రెడ్డి ఏ రేంజ్‌లో కథ నడిపించాడో అర్థమవుతోంది. కాసుల కోసం తిరుమల దేవస్థానం బోర్డు సభ్యులుగా తన బంధువులతో నింపేసిన జగన్‌రెడ్డి పాపం పండే రోజు దగ్గరలోనే ఉంది.' అని గన్నే ప్రసాద్ వ్యాఖ్యానించారు.

## ఏలేరు కాలువపై శాశ్వత వంతెన నిర్మాణం చేపడతాం : చినరాజప్ప

పెద్దాపురం (చైతన్యరథం) ఏలేరు కాలువపై శాశ్వత వంతెన నిర్మాణానికి కృషి చేయనున్నట్టు ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప తెలపారు. మండలంలోని కాండ్రకోట గ్రామంలో ఏలేరు కాలువపై తాత్కాలిక వంతెన నిర్మాణానికి ఆయన శుక్రవారం శంకుస్థాపన చేశారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు దబ్బకాలువపై నిర్మించిన తాత్కాలిక వంతెన కొట్టుకుపోవడంతో రైతులు ఇబ్బందులు పడ్డారు. దీనిని దృష్టిలో ఉంచు కుని తాత్కాలిక వంతెన నిర్మాణం ప్రస్తుతానికి చేపట్టనున్నట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. త్వరలోనే శాశ్వత వంతెన నిర్మాణానికి చర్యలు తీసుకుంటామన్నారు. ఎలిశెట్టి నాని, గవర సాన శివ రామకృష్ణ, ఆర్‌అండ్‌బీ అధికారులు పాల్గొన్నారు. ఆధ్యాత్మిక కార్యక్రమాల పేరిట ఆయా ఉత్సవ నిర్వాహకులు అన్నదానాలు చేయడం ఎంతో విలువైనదని ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప అన్నారు. పట్టణ పరిధిలో సత్యనారాయ ణపురం మినీ వ్యాన్ అసోసియేషన్ ఆవరణలో గణపతి నవరాత్రి ఉత్సవాలు ముగింపు పురస్కరించుకుని శుక్రవారం ఏర్పాటుచేసిన మహాన్నదానాన్ని ఎమ్మెల్యే వడ్డించి ప్రారంభించారు. సుమారు 2 వేల మంది అన్నప్రసాదాన్ని స్వీకరించారు.



## సాలూరులో మహిళా రక్షణ అవగాహన సదస్సు



సాలూరు (చైతన్యరథం): మన్యం జిల్లా, సాలూరు నియోజకవర్గ కేంద్రంలో రాష్ట్ర మహిళ శిశు సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి ఆధ్వర్యంలో శనివారం జరిగిన మహిళా రక్షణ అవగాహన సదస్సులో కురుపాం నియోజకవర్గ శాసనసభ్యురాలు తోయక జగదీశ్వరి పాల్గొన్నారు. ఆమె మాట్లాడుతూ... రాష్ట్రంలో మహిళల అభివృద్ధికై చంద్రబాబు ఒక అన్నలా నిత్యం శ్రమిస్తున్నారని కొనియాడారు. మహిళల కోసం సీఎం ఎన్నో మంచి కార్యక్రమాలు చేపడుతున్నారని తెలిపారు. సమాజంలో మగవారితో సమానంగా ఆడవారు హక్కులు కల్పించిన పార్టీ టీడీపీ అని అన్నారు. మహిళలు కోసం ప్రత్యేక చట్టాలను రూపొందించారని ఈ సందర్భంగా తెలియజేశారు. అనంతరం బేటీ బచావో- బేటీ పడావో పోస్టర్‌ను మంత్రితో కలిసి ఆమె ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ శోభిక, డి.ఎస్.పి అంకిత మహావీర్, డిఇఓ పగడాలమ్మ, మున్సిపల్ చైర్ పర్సన్ పి ఈశ్వరమ్మ, రీజనల్ జాయింట్ డైరెక్టర్ జి చిన్మయిదేవి, ఐసిడిఎస్ అధికారులు, అంగన్వాడి కార్యకర్తలు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## టీడీపీలో చేరిన మడకశిర వైసీపీ నేతలు

●పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన ఎమ్మెల్యే ఎం.ఎస్ రాజు



మడకశిర (చైతన్యరథం): వైసీపీ నుంచి టీడీపీలోకి వలసలు ఆగడం లేదు. తాజాగా నియోజకవర్గంలోని ఆగలి మండలం ఆర్‌జీ పల్లి గ్రామానికి చెందిన వైసీపీ సర్పంచ్ రంగప్పతో పాటు 100 కుటుంబాలు ఆ పార్టీకి రాజీనామా చేసి టీడీపీలో చేరారు. వారికి నియోజకవర్గ ఎమ్మెల్యే, ఇన్‌ఛార్జ్ గుండుమల తిప్పేస్వామి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఎం.ఎస్ రాజు మాట్లాడుతూ... కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాష్ట్రంలోని ప్రజలంతా సంతోషంగా ఉన్నారని, చూసి ఓర్వలేకే వైసీపీ నాయకులు కూటమి ప్రభుత్వంపై ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. వైసీపీని ఐదేళ్లపాటు ప్రజలు భరించలేకపోయారని కాబట్టే మొన్నటి ఎన్నికల్లో ఆపార్టీని ప్రజలు ఘోరంగా ఓడించారని అన్నారు. కూటమి ప్రభుత్వం పాలనలో దూకుడు పెంచి ముందుకు సాగుతుందని ఎం.ఎస్ రాజు వ్యాఖ్యానించారు.

## మెరుగైన రవాణా సౌకర్యం




మార్కాపురం (చైతన్యరథం): ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి అన్నారు. స్థానిక ఆర్టీసీ బస్టాండ్‌లో మార్కాపురం డిపోకు కేటాయించిన రెండు ఇంద్ర ఏసీ బస్సులను శుక్రవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి మాట్లాడుతూ రెండు నూతన ఇంద్ర బస్సులను హైదరాబాద్‌కు నడుపుతారన్నారు. మార్కాపురం నుంచి హైదరాబాద్ వెళ్లే ప్రయాణికుల సౌకర్యార్థం బస్సులను కేటాయించామన్నారు. కార్యక్రమంలో ఆర్టీసీ డీఎం ఏఎస్ నరసింహులు, టీడీపీ నాయకులు, ఆర్టీసీ యూనియన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పోటెత్తిన అర్జీదారులు

శ్రీకాకుళం (చైతన్యరథం): నగరపాలక సంస్థ కార్యాలయంలో ఎమ్మెల్యే గొండు శంకర్ నిర్వహించిన ప్రజాదర్బార్ కార్యక్రమానికి అర్జీదారులు పోటెత్తారు. ఉదయం 9 గంటలకు ప్రారంభమైన ఈ ప్రజాదర్బార్ సాయంత్రం 6.30 గంటల వరకు కొనసాగింది. అర్జీదారులు ఇచ్చిన వినతులను ఎమ్మెల్యే శంకర్ స్వీకరించి సమస్యల పరిష్కారానికి కమిషనర్ ప్రసాదరావుతో పాటు సంబంధిత అధికారులతో మాట్లాడి చర్యలు చేపట్టేలా సిబ్బందిని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రజాదర్బార్‌లో వచ్చిన అర్జీలను పరిశీలించి ఆరు నెలల్లో పరిష్కరిస్తానని చెప్పారు. ముఖ్యంగా మౌలిక వసతుల కల్పనపై దృష్టిసారిస్తానన్నారు. ప్రజా దర్బార్‌లో వచ్చిన 340 వినతులను శాఖల వారీగా సమీక్షించి త్వరితగతిన పరిష్కరించాలని సంబంధిత అధికారులకు సూచించారు.



చైతన్యరథం

# మీరైనా.. మేమైనా.. ప్రజల కోసమే ఉన్నాం

- బదిలీపై వచ్చిన అధికారులతో ఎమ్మెల్యే పరిటాల సునీత
- మీరు సహకరిస్తేనే రాప్తాడు నియోజకవర్గ అభివృద్ధి సాధ్యం



రాప్తాడు (చైతన్యరథం): ప్రభుత్వ అధికారులుగా మీరైనా.. ప్రజాప్రతినిధులుగా మేమైనా ఉన్నది ప్రజల కోసమేనని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. తాజాగా అనంతపురం, శ్రీ సత్యసాయి జిల్లాలకు, రాప్తాడు నియోజకవర్గానికి బదిలీపై వచ్చిన అధికారులు ఎమ్మెల్యే సునీతను మర్యాదపూర్వకంగా కలిశారు. పెద్ద ఎత్తున అధికారులు, ఇతర సిబ్బంది రావడంతో అనంతపురం క్యాంప్ కార్యాలయంలో సందడి కనిపించింది. ధర్మవరం టీడీపీ ఇన్‌ఛార్జి పరిటాల శ్రీరామ్‌ను కూడా అధికారులు కలిశారు. జిల్లా పంచాయతీ రాజ్, ఎక్సైజ్, విద్యుత్ శాఖల అధికారులతో పాటు ఎంపీడీఓలు, ఈఓఆర్డీలు, పంచాయతీ సెక్రటరీలతో పాటు పలువురు ఎమ్మెల్యే సునీతను కలిసిన వారిలో ఉన్నారు. ఈ సందర్భంగా సునీత విభాగాల వారిగా అధికారులతో సమావేశం నిర్వహించి.. పలు సమస్యలపై చర్చించారు. ఈ ఐదేళ్లలో రాప్తాడు నియోజకవర్గాన్ని మరింతగా అభివృద్ధి చేయాలన్నదే తమ లక్ష్యమని వివరించారు. మనందరం ప్రజలకు జవాబుదారీ తనంగా ఉండాలన్నారు. వారు వివిధ సమస్యలతో కార్యాలయాలకు వచ్చినప్పుడు.. మర్యాదపూర్వకంగా మెలగాలని.. అలాగే పార్టీలు అస్సలు చూడవద్దన్నారు. ముఖ్యంగా రైతులు విద్యుత్ పరంగా పలు సమస్యలు ఎదుర్కొంటున్నారని.. వాటిని వెంటనే పరిష్కరించాలన్నారు. గ్రామాల్లో ఎప్పటికప్పుడు సమస్యలు గుర్తించి వాటిని పరిష్కరించాలన్నారు. ఎక్కడ మీకు సమస్యలు ఎదురైనా తన దృష్టికి తీసుకురావచ్చని.. కచ్చితంగా మీకు ఎలాంటి ఇబ్బందులు లేని వాతావరణం నియోజకవర్గంలో ఉంటుందని సునీత స్పష్టం చేశారు.

## అభినందనలు



శనివారం నూతన ఆర్టీసీ చైర్మన్ పదవి బాధ్యతలు స్వీకరించిన టీడీపీ సీనియర్‌నేత కొనకళ్ళ నారాయణను శాలువాతో సత్కరించి పూలమాల వేసి శుభాకాంక్షలు తెలుపుతున్న ఉత్తరాంధ్ర జిల్లాల టీడీపీ ఇన్‌ఛార్జ్, మాజీ ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న తదితరులు.

# ఊకదంపుడు ఉపన్యాసాలు కట్టిపెట్టండి

- వైసీపీ నేతలకు హితవు పలికిన టీడీపీ నేత దేగల ప్రభాకర్



గుంటూరు (చైతన్యరథం): జగన్ ఉంటే అది జరిగేది, జగన్ ఉంటే ఇది జరిగేది అని వైసీపీ నాయకులు ఊకదంపుడు ఉపన్యాసాలు మానుకోవాలని తెలుగుదేశంపార్టీ గుంటూరు నగర అధ్యక్షులు దేగల ప్రభాకర్ హితవు పలికారు. శనివారం అర్బన్ పార్టీ కార్యాలయంలో ప్రభాకర్ విలేకర్లతో మాట్లాడారు. గత ఐదేళ్ల వైసిపి పాలనలో ప్రజలకు జరిగిన మంచి ఏంటో వైసీపీ నాయకులు చెప్పాలన్నారు. రాష్ట్రంలో ఏ అభివృద్ధి జరగకపోగా మరో 20 ఏళ్ళ వెనక్కి వెళ్ళిందన్నారు. గుడి, బడి, భూమి, నీరు, మట్టి, వైద్యం, మద్యం, ఇలా అన్నింటిలోనూ రివర్స్ టెండరింగ్ పేరుతో వైసీపీ నాయకుల ఖజానాను నింపుకునేందుకు ప్రయత్నం చేశారే తప్పా ప్రజలకు న్యాయం చేయలేదన్నారు. ఒక మాఫియా మాదిరి ఇసుకను దోచుకున్నారని, మద్యం కల్తీ చేసి ప్రజల ప్రాణాలు తీశారు. సంక్షేమం ముసుగులో అప్పులు తీసుకొచ్చి దోచుకున్నారని, జగన్‌రెడ్డి చర్యల కారణంగా రాష్ట్రం అప్పుల కుప్పగా మారిందన్నారు. వైసీపీ పాలనలో ఉద్యోగులకు జీతాలు కూడా ఇవ్వలేని స్థితికి రాష్ట్రాన్ని దిగజార్చారని మండిపడ్డారు. కనీసం రోడ్లపై గుంతలు కూడా పూడ్చలేదని, ఒక్క పరిశ్రమ తీసుకురాకపోగా ఉన్నవాటిని తరిమికొట్టారని మండిపడ్డారు. వైసీపీవి నీచ రాజకీయాలని తెలిసే ప్రజలు మొన్నటి ఎన్నికల్లో 11 సీట్లకే పరిమితం చేశారని అన్నారు. ఇంత జరిగినా వైసీపీ నాయకుల వైఖరిలో మార్పులేకపోవడం బాధాకరమన్నారు. కూటమి ప్రభుత్వంలో ప్రజలంతా సంతోషంగా ఉన్నారని ఇది చూసి ఓర్వలేక బురదజల్లే పనులు చేస్తున్నారని ఇకనైనా బుద్ధి మార్చుకోవాలని దేగల ప్రభాకర్ సూచించారు.

### ముఖ్య గమనిక

తెలుగుదేశంపార్టీ నాయకులు, కార్యకర్తలు చేస్తున్న కార్యక్రమాలు ప్రతిరోజు ఈ క్రింది పేర్కొన్న ఫోన్‌నెంబర్‌కు వాట్సయాప్, లేదా ఈ-మెయిల్ ఐడికి పంపించగలరు. చైతన్యరథం పత్రికలో వాటిని ప్రచురించడం జరుగుతుంది. మీరు పంపించే కార్యక్రమాల వివరాలకు ఒక ఫోటో జత చేసి, మీ జిల్లా, నియోజకవర్గం పేరును స్పష్టంగా పేర్కొనగలరు. మీ వార్తలు పంపవలసిన ఈ మెయిల్ ఐడి crnews.tdp@gmail.com

# మున్సిపల్‌శాఖ పనితీరులో మార్పు రావాలి

- డంపింగ్ యార్డ్ పరిష్కారానికి 15 రోజుల్లో చర్యలు
- పారిశుద్ధ్య పనులను మరింత వేగవంతం చేయండి
- నీటి కులాయిల అవసరాలపై సర్వే చేయించండి
- తెనాలి మున్సిపాలిటీ రివ్యూ మీటింగ్‌లో పెమ్మసాని



తెనాలి (చైతన్యరథం): 'ప్రజా సమస్యలను పరిష్కరించడానికి ప్రజలు కూటమి ప్రభుత్వాన్ని ఎన్నుకున్నారు. డాగ్స్(కుక్కలు) సర్జరీలు, పారిశుద్ధ్య సమస్యల పరిష్కారం, నీటి కులాయిల ఏర్పాటు, డంపింగ్ యార్డ్ తొలగింపు తదితరాలపై అధికారులకు నిర్దేశించిన సమయంలో పరిష్కారాలు చూపాలి.' అని గ్రామీణాభివృద్ధి, కమ్యూనికేషన్స్ శాఖ కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ అన్నారు. పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్, మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్‌తో కలిసి పెమ్మసాని తెనాలి మున్సిపాలిటీ అధికారులతో శనివారం సమీక్ష సమావేశం నిర్వహించారు. సమావేశంలో భాగంగా పట్టణంలోని పారిశుద్ధ్య సమస్యలు, డ్రైనేజీ ఇబ్బందులు తదితరాల వివరాలను పెమ్మసాని కమిషనర్‌ను అడిగి తెలుసుకున్నారు. గుంతలు పడ్డ రోడ్లు ప్యా(మరమ్మతు) పనులకు గాను టెండర్లు పిలిచి, 15 రోజుల్లో పట్టణంలోని గుంతలు పూడ్చాలని మున్సిపల్ కమిషనర్, అధికారులకు పెమ్మసాని స్పష్టం చేశారు. అలాగే పట్టణంలో నీటి కుళాయిల అవసరం ఎంతమందికి ఉందనేది తెలుసుకునే విధంగా ఒక సర్వే నిర్వహించి వీలైనంత త్వరగా నీటి కుళాయిలను అందజేయాలని సూచించారు.

**ప్రమాద భరితంగా డంపింగ్ యార్డ్**

'తెనాలి పట్టణ శివారులోని డంపింగ్ యార్డ్ కు ఆనుకొని, రహదారికి పక్కనే కొబ్బరి బొండాలు పడేస్తున్నారు. అవి రోడ్లపైకి జారడం వల్ల వాహనదారులు పలు ప్రమాదాలకు గురవుతున్నారు. ఎవరికైనా ప్రాణాల మీదకు వచ్చేదాకా చూస్తుండకూడదని, తక్షణమే టెండర్లు ఖరారు చేసి డంపింగ్ యార్డ్ ను, కొబ్బరి బొండాలను మరో ప్రాంతానికి తరలించాలని ఆదేశించారు.

**ప్రభుత్వ ఇతర శాఖలతో రివ్యూ**

నియోజకవర్గానికి సంబంధించిన అగ్రికల్చర్, ఆర్‌డబ్ల్యూ ఎస్,ఇరిగేషన్, ఎడ్యుకేషన్, ఐసిడిఎస్, ఎన్‌ఆర్‌ఈజీఎస్, హౌసింగ్ తదితర శాఖలకు సంబంధించిన అధికారులతోనూ పెమ్మసాని స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో సమీక్ష నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాలల్లో మరుగుదొడ్లు, తదితర సమస్యలపై అధికారులను వివరాలు అడిగారు. అయితే పూర్తి వివరాలు అందుబాటు లేవని అధికారులు చెప్పగా వీలైనంత త్వరగా ఆ డేటాను అందజేస్తే నిధులను సేకరించి త్వరితగతిన మరుగుదొడ్లు ఇతర సమస్యలను పరిష్కరించేలా కృషి చేస్తామని పెమ్మసాని వివరించారు. అనంతరం నియోజకవర్గంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో అందజేసే సంక్షేమ పథకాలు, నిధులు తదితరాలను అందజేసేలా ప్రయత్నిస్తామని పెమ్మసాని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కేంద్ర సహాయ మంత్రి పెమ్మసానితో పాటు మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్, కలెక్టర్ ఎస్, నాగలక్ష్మి, సబ్ కలెక్టర్ సంజయ్ సింహా తదితరులు పాల్గొన్నారు.

# సుప్రీంకోర్టు మీదా నమ్మకం, గౌరవం లేని వ్యక్తి జగన్‌రెడ్డి

- సాతులూరులో అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే ప్రత్తిపాటి, ఎంపి లావు శంకుస్థాపన, ప్రారంభోత్సవం

చిలకలూరిపేట (చైతన్యరథం): దేవుడి మీదే కాదు దేశ సర్వోన్నత న్యాయస్థానం సుప్రీంకోర్టుపై కూడా నమ్మకం, గౌరవం లేని రీతిలో జగన్ ప్రవర్తిస్తున్న తీరు విచిత్రం ఉందని తప్పుబట్టారు మాజీమంత్రి, తెలుగుదేశం పార్టీ చిలకలూరిపేట ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు. తిరుమల లడ్డూ వివాదంలో సుప్రీం కోర్టు స్వతం త్ర దర్యాప్తునకు ఆదేశించి... ఏర్పాటు చేస్తామన్న ప్రత్యేక సిట్‌పైనా జగన్ రెడ్డి, అతడి బ్లూ మీడి యా, సోషల్ మీడియాలో చేస్తున్న దుష్ప్రచారాలే అందుకు కారణం అన్నారు. సిట్టూ లేదు బిట్టూ లేదంటున్న జగన్ అతడి గ్యాంగ్ విపరీత ధోరణలు చూస్తే లడ్డూ వివాదంపై దర్యాప్తు కూడా తమకే అప్పగిస్తే తప్ప వాళ్లెవరూ శాంతించేలా లేరంటూ ఎద్దేవా చేశారు. నాదెండ్ల మండలం సాతులూరులో శనివారం ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలతో కలసి ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు రూ.కోటి విలువైన పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేశారు. బీసీ కాలనీ, ఎస్సీ కాలనీ, శివాలయం బజార్, మెయిన్ రోడ్, ఓసీ కాలనీలో సీసీ రహదారులు, మురుగుకాల్వలు, కల్వర్టల నిర్మాణ పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవం చేశారు. అభివృద్ధి పనులకు సంబంధించిన శిలాఫలకాలను ఆవిష్కరించారు. స్థానిక సమస్యలు అడిగి తెలుసుకున్నారు. వెంటనే సమస్యలు పరిష్కరించాలని వారిద్దరూ అధికారులకు సూచించారు. అనంతరం మీడియాతో మాట్లాడిన ఆయన తిరుమల లడ్డూకి వాడే నెయ్యిలో చేసిన అవినీతి అడ్డంగా దొరికిన దొంగలు జగన్ ముఠా అని ఆగ్రహం వ్యక్తంచేశారు. ఈ వివాదంలో ఇప్పటికే జగన్ అన్ని హద్దులు దాటేశారని, చివరకు భారతదేశాన్నే ప్రశ్నించే దుస్సాహసం చేశారన్నారు. రాష్ట్రం, దేశం, న్యాయవ్యవస్థ ఇలా వేటిపైనా నమ్మకంలేని వ్యక్తి అసలు ఇక్కడ ఎందుకు ఉంటున్నారో అర్థం కావడం లేదన్నారు. తిరుమలకు వెళ్తానని చెప్పి డిక్లరేషన్‌పై సంతకం చేయాలని ఆగిపోయిన వ్యక్తి ఇంకా ఏ మొహం పెట్టుకుని తిరుమల వివాదంలో తనను తాను సమర్థించుకునే ప్రయత్నం చేస్తున్నారని ప్రశ్నించారు.



# ఎమ్మెల్యే గళ్ళా మాధవి ఆధ్వర్యంలో నేడు మెగా జాబ్ మేళా

- నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపు
- మెగాజాబ్ మేళాకు ప్రముఖ కంపెనీల ప్రతినిధుల రాక



గుంటూరు (చైతన్యరథం): గుంటూరు పశ్చిమ నియోజకవర్గం లక్ష్మీపురంలోని శ్రీపాటిబండ్ల సీతారామయ్య హైస్కూల్ ప్రాంగణంలో నేడు (ఆదివారం) ఉదయం 9.00 గంటల నుండి నిర్వహించనున్న మెగాజాబ్ మేళాను నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి పిలుపునిచ్చారు. శనివారం గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే గళ్ళామాధవి మాట్లాడుతూ... ఈ జాబ్ మేళాకు సుమారు 30 కంపెనీలకు చెందిన హెచ్‌ఆర్ ప్రతినిధులు రానున్నారని తెలిపారు. జాబ్ మేళాకు హాజరైన వారిలో తమతమ సంస్థలకు అనువైన అభ్యర్థులను ఎంపిక చేసుకుంటారన్నారు. నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ మెగా జాబ్ మేళాలో పాల్గొనబోయే వారు పదవ తరగతి పాస్ లేదా ఫెయిల్ నుండి పీజీ వరకు చదివినవారు అర్హులున్నారు. గుంటూరు పశ్చిమ నియోజకవర్గంను నిరుద్యోగరహిత నియోజకవర్గంగా చేయటమే లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. నిరుద్యోగ యువత మధ్య దళారులను ఆశ్రయించి మోసపోవద్దని ఎటువంటి రుసుములు ఈ జాబ్ మేళాలో చెల్లించాల్సిన అవసరం లేదన్నారు. నేరుగా క్యూ ఆర్ కోడ్‌లో తమ పేర్లు నమోదు చేసుకుని విద్యార్హత ధ్రువపత్రాలతో జాబ్ మేళాకు హాజరై అర్హతలకు తగ్గట్టుగా మంచి ఉద్యోగ అవకాశాలను చేజిక్కించుకోవాలని మాధవి పిలుపునిచ్చారు.



## ప్యూర్ ఎమోషన్స్‌తో సాగే మా నాన్న సూపర్ హీరో ట్రైలర్

నవదళపతి సుధీర్ బాబు నటిస్తున్న లేటెస్ట్ మూవీ 'మా నాన్న సూపర్ హీరో' ప్రేక్షకుల్లో పాజిటివ్ వైబ్స్‌ని క్రియేట్ చేసింది. ఈ సినిమాను పూర్తి ఎమోషనల్ డ్రామాగా తీర్చిదిద్దారు మేకర్స్. తండ్రీకొడుకుల బంధంపై తెరకెక్కిన ఈ సినిమా ఆడియెన్స్‌కి ఎప్పటికీ గుర్తుండిపోయే జ్ఞాపకాలను మిగిలిస్తుందని చిత్ర యూనిట్ కాన్ఫిడెంట్‌గా చెబుతున్నారు.

దానికి తగ్గట్టుగానే ఈ చిత్ర పోస్టర్స్, సాంగ్స్, టీజర్‌లు ఉండటంతో ఈ సినిమాపై బజ్ క్రియేట్ అయ్యింది. ఇక తాజాగా ఈ మూవీ థియేట్రికల్ ట్రైలర్‌ను సూపర్‌స్టార్ మహేశ్ బాబు లాంచ్ చేశారు. ఈ ట్రైలర్ ఆద్యంతం ప్యూర్ ఎమోషన్స్‌తో సాగింది. తండ్రి కోసం కొడుకు ఏం చేయగలడు, ఎక్కడివరకు వెళ్లాడు అనేది మనకు ఈ ట్రైలర్‌లో చూపెట్టే ప్రయత్నం చేశారు.

ఇక సుధీర్ బాబు నుంచి మరోసారి సాలిడ్ పర్ఫార్మెన్స్ చూడబోతున్నట్లుగా ఈ ట్రైలర్ ప్రూవ్ చేసింది. మిగతా నటీనటులు కూడా వారి పాత్రలను ఓన్ చేసుకున్నట్లుగా చిత్ర యూనిట్ చెబుతోంది. అభిలాష్ కంకర డైరెక్ట్ చేస్తున్న ఈ ఎమోషనల్ ఎంటర్‌టైనర్ చిత్రానికి జేక్రిష్ సంగీతం అందిస్తున్నాడు. ఈ చిత్రాన్ని అక్టోబర్ 11న గ్రాండ్ విడుదలకి మేకర్స్ సిద్ధం చేస్తున్నారు.

## సోల్‌మేట్‌పై మృణాల్ ఠాకూర్ ఎమోషనల్ పోస్ట్



బుల్లితెర సీరియల్ నటి మృణాల్ ఠాకూర్ 'సీతారామం' సినిమాతో హీరోయిన్‌గా ఇండస్ట్రీకి ఎంట్రీ ఇచ్చింది. మొదటి చిత్రంతోనే ఈ అమ్మడు బ్లాక్ బస్టర్ హిట్ అందుకోవడంతో పాటు తన అందం, అభినయంతో కుర్రాళ్లను కట్టిపడేసింది. అంతేకాకుండా ఫుల్ క్రేజ్ తెచ్చుకుని ఓవర్ నైట్ స్టార్‌గా మారిపోయింది. ఆ తర్వాత పలు సినిమాల్లో నటించి హిట్స్ తన ఖాతాలో వేసుకుంది. అలాగే సోషల్ మీడియాలోనూ యాక్టీవ్‌గా ఉంటూ పలు పోస్టులు పెడుతోంది. తాజాగా, మృణాల్ తన అక్క లోచన్ పుట్టిన రోజు కావడంతో ఎమోషనల్ పోస్ట్ పెట్టింది.

"ఈ రోజు నా సిస్టర్, మేకప్ ఆర్టిస్ట్, నా సోల్‌మేట్ పుట్టిన రోజు. నన్ను మీరాబాయిగా, చిన్ని కృష్ణుడిగా, రాజస్తానీ డ్యాన్సర్‌గా ఎప్పుడూ ఏదో ఒక గెటప్‌లో రెడీ చేస్తూ వచ్చావు. సూపర్ 30, హాయ్ నాన్న చిత్రాల్లోనూ మ్యాజిక్ సృష్టించావు. నీ క్రియేటివిటీకి, ఓపికకు, ప్రేమకు కృతజ్ఞతలు తెలుపుతున్నాను. నువ్వు లేకుండా నేను ఏం చేయగలను. నా సోదరివి మాత్రమే కాదు సోల్‌మేట్‌వి కూడా.. నాకు అండగా నిలబడినందుకు థాంక్యూ. నిన్ను మనస్ఫూర్తిగా ప్రేమిస్తున్నాను. మేకప్‌ను నీ వృత్తిగా ఎంచుకున్నావు. దీని ద్వారా ఎంతోమంది కళ్లలో ఆనందాన్ని నింపుతున్నావు. ఇంతకంటే గర్వకారణం ఇంకేముంటుంది. నాకు ఎప్పటికీ టీ టైమ్‌లో తోడుగా మారిన అందమైన ముత్యాల హారానికి ధన్యవాదాలు!" అని రాసుకొచ్చింది.

## నేడు గోపీచంద్ 'విశ్వం' ట్రైలర్



మ్యాచో స్టార్ గోపీచంద్ నటిస్తున్న లేటెస్ట్ మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్ మూవీ 'విశ్వం' దసరా కానుకగా రిలీజ్‌కి రెడీ అయ్యింది. ఈ సినిమాను దర్శకుడు శ్రీను వైట్ల తెరకెక్కిస్తుండటంతో ఈ సినిమా బాక్సాఫీస్ దగ్గర ఎలాంటి విజయాన్ని అందుకుంటుందా అని అందరిలో ఆసక్తి నెలకొంది. ఇక ఈ సినిమా పోస్టర్స్, టీజర్, సాంగ్స్‌కి మంచి రెస్పాన్స్ రావడంతో ఇప్పుడు మేకర్స్ ఈ సినిమా ట్రైలర్‌ను రిలీజ్ చేసేందుకు రెడీ అయ్యారు.

'విశ్వం' చిత్ర థియేట్రికల్ ట్రైలర్‌ని ఈ రోజు మధ్యాహ్నం 12.06 గంటలకు రిలీజ్ చేస్తున్నట్లు చిత్ర యూనిట్ ప్రకటించింది. ఈ మేరకు ఓ అఫీషియల్ పోస్టర్ కూడా రిలీజ్ చేశారు. ఈ పోస్టర్‌లో గోపీచంద్ యాక్షన్ మోడ్‌లో కనిపిస్తున్నాడు. ఇక ఈ సినిమాలో యాక్షన్‌తో పాటు శ్రీను వైట్ల వింటేజ్ మార్క్ కామెడీ కూడా ఉంటుందని చిత్ర యూనిట్ చెబుతోంది.

ఈ సినిమాలో కావ్య థాపర్ హీరోయిన్‌గా నటిస్తుండగా, చైతన్ భరద్వాజ్ సంగీతం అందిస్తున్నాడు. ఈ సినిమాను పీపుల్ మీడియా ఫ్యాక్టరీపై టీజీ.విశ్వ ప్రసాద్ ప్రొడ్యూస్ చేస్తున్నారు. ఈ చిత్రాన్ని అక్టోబర్ 11న గ్రాండ్ రిలీజ్ చేస్తున్నారు. మరి ఈ చిత్ర ట్రైలర్ ఎలా ఉండబోతుందో చూడాలి.



## 'దేవర 2'పై ఎన్టీఆర్ స్పందన

కొరటాల శివ దర్శకత్వంలో ఎన్టీఆర్ హీరోగా నటించిన 'దేవర' మంచి విజయం సాధించి అభిమానుల్లో జోష్ నింపింది. ఈ చిత్రాన్ని రెండు పార్టులుగా ప్రేక్షకుల ముందుకుతీసుకురానున్న విషయం తెలిసిందే. మొదటి భాగం హిట్ కావడంతో రెండో భాగం కోసం ప్రేక్షకులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. తాజాగా ఓ ఆంగ్ల మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో తారక్ 'దేవర2' గురించి మాట్లాడారు.

'దేవర' సీక్వెల్ ఎప్పుడొస్తుంది అనే ప్రశ్నకు సమాధానమిస్తూ.. "మొదటి భాగం చిత్రీకరణ సమయంలోనే పార్ట్2లో కొన్ని సన్నివేశాలు షూట్ చేశాం. ఫస్ట్ పార్ట్ మంచి విజయం సాధించడంతో మా బాధ్యత మరింత పెరిగింది. 'దేవర' కంటే దాని సీక్వెల్ ఇంకా బాగుంటుంది. దీన్ని ప్రేక్షకులకు నచ్చేలా తీయడానికి మేం కొంత సమయం తీసుకోవాలనుకుంటున్నాం. ఇప్పటికే దీనికి సంబంధించిన కథ కూడా సిద్ధమైంది. దానికి మెరుగులు దిద్దాలి. కొరటాల శివ ఈ సినిమా కోసం ఎంతో కష్టపడ్డారు. అందుకే ఓ నెలన్నర పాటు విశ్రాంతి తీసుకోమని చెప్పా. ఏమీ ఆలోచించకుండా ఎక్కడికైనా వెళ్లి ఎంజాయ్ చేసి రమ్మన్నాను. ఆ హాలీడేస్ నుంచి వచ్చాక దీని పనులు ప్రారంభిస్తాం" అని చెప్పారు.

లాస్ ఏంజెలెస్ తనకు మరో హోంటౌన్ అని ఎన్టీఆర్ చెప్పారు. 'ఆర్ఆర్ఆర్' సినిమా తర్వాత ఆ ప్రాంతం తన మనసుకు దగ్గరైందన్నారు. 'దేవర' విడుదల సమయంలో తాను విదేశాల్లో ఉన్నట్లు చెప్పారు. 24 ఏళ్ల సినీ కెరీర్ లో తన సినిమా రిలీజ్ రోజు ఇంట్లో లేకుండా ఉండడం మొదటిసారి అని తెలిపారు. ఇక ప్రీ సేల్ బుకింగ్స్లోనే రికార్డులు సొంతం చేసుకున్న 'దేవర' విడుదల తర్వాత కూడా అదే జోష్ కొనసాగిస్తోంది. ఇప్పటివరకు రూ.405 కోట్లు వసూలు చేసింది.



## ట్రావెలింగ్ వల్ల ఎన్నో విషయాలు నేర్చుకోవచ్చు

తమిళ స్టార్ అజిత్‌కు ట్రావెలింగ్ అంటే ఎంతిష్టమో తెలిసిందే. సినిమా షూటింగ్‌లు పూర్తయ్యాక ఆయన లాంగ్ డ్రైవ్‌కు వెళ్తుంటారు. అది కూడా ఆయన దగ్గరున్న బైక్‌లపై. తాజాగా వెళ్లిన ఓ ట్రిప్ విశేషాలను తెలియజేస్తున్న వీడియో ఒకటి నెట్టింట వైరల్ అవుతోంది. ఇందులో అజిత్ ఆసక్తికర సందేశాన్ని ఇచ్చారు. ట్రావెలింగ్ వల్ల ఎన్నో విషయాలు నేర్చుకోవచ్చని చెప్పారు. కొత్త వ్యక్తులతో పరిచయాలు ఏర్పడతాయన్నారు.

"మనం చేసే ప్రయాణం.. ఉత్తమ విద్యను అందిస్తుందన్నది నా వ్యక్తిగత అభిప్రాయం. దాన్ని నేను బాగా నమ్ముతాను కూడా. మతం, వర్గం ఇలా వివిధ కారణాల వల్ల మనతో పరిచయం లేని వారిని కూడా మనం ద్వేషిస్తుంటాం అని ఒక సూక్తి ఉంది. అది నిజం. పరిచయం లేనప్పటికీ ఎదుటివారిని జడ్జ్ చేస్తుంటాం. కానీ, మీరు ప్రయాణించినప్పుడు, వివిధ ప్రాంతాల మతాలకు చెందిన వారిని కలుస్తుంటాం. వారి సంస్కృతి, సంప్రదాయాల గురించి తెలుసుకుంటారు. దానివల్ల ఇతరులపై సానుభూతి ఏర్పడుతుంది. తద్వారా మీరు ఉన్నతమైన వ్యక్తిగా ఎదుగుతారు" అని అజిత్ పేర్కొన్నారు. ప్రస్తుతం ఈ వీడియో నెట్టింట వైరల్‌గా మారింది. అయితే ఆయన ఇచ్చిన సందేశానికి నెటిజన్లు, అభిమానులు ఫిదా అవుతున్నారు.

ఇక అజిత్ సినిమాల సంగతికొస్తే.. ప్రస్తుతం ఆయన 'విదా ముయార్చి' సినిమా షూటింగ్ పూర్తి చేశారు. ఇది నటిస్తోన్న 62వ సినిమా. మాగిజ్ తిరుమేని దర్శకత్వం వహిస్తున్నారు. త్రిష కథానాయిక. మరోవైపు, ఆయన 'గుడ్ బ్యాడ్ అగ్లీ' ద్విభాషా చిత్రంలోనూ నటిస్తున్నారు. 'మార్క్ ఆంటోని' ఫేమ్ అధిక్ రవిచంద్రన్ దీనిని తెరకెక్కిస్తున్నారు. మైత్రీ మూవీ మేకర్స్ సంస్థ నిర్మిస్తోంది. సంక్రాంతి కానుకగా విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు.

# నేడు భారత్ - పాకిస్తాన్ కీలక మ్యాచ్



ఐసీసీ టీ20 మహిళల ప్రపంచకప్‌లో భారత జట్టుకు శుభారంభం దక్కలేదు. నిన్న జరిగిన తొలి మ్యాచ్‌లో న్యూజిలాండ్‌పై టీమిండియా ఘోర పరాజయం పాలైంది. ఈ క్రమంలోనే నేడు పాకిస్తాన్‌తో టీమిండియా రెండో మ్యాచ్ ఆడాల్సి ఉంది. ప్రస్తుతం తొలి మ్యాచ్‌లో ఓడిన భారత్ తర్వాతి మ్యాచ్‌లో గెలవడం తప్పనిసరి అని చెప్పవచ్చు. అంతేకాదు ఇప్పటికే పాకిస్తాన్ జట్టు శ్రీలంకను ఓడించింది. దీంతో రేపటి మ్యాచ్ చాలా ఉత్కంఠభరితంగా కొనసాగనుంది. ఈ మ్యాచ్ మధ్యాహ్నం 3.30 గంటల నుంచి దుబాయ్ ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియంలో జరగనుంది.

**గ్రూప్ ఏలో**

ఈసారి టీ20 ప్రపంచకప్‌ను కైవసం చేసుకునేందుకు టీం ఇండియా చక్కటి సన్నద్ధతతో దూసుకెళ్లింది. కానీ తొలి మ్యాచ్‌లోనే ఆ కోరిక తీరకుండానే ఓడిపోయింది. ప్రస్తుతం మహిళల టీ20 ప్రపంచకప్‌లో భారత జట్టు గ్రూప్ ఏలో ఉంది. ఈ గ్రూప్‌లో భారత్‌తో పాటు పాకిస్తాన్, న్యూజిలాండ్, శ్రీలంక, ఆస్ట్రేలియా జట్లు ఉన్నాయి. తొలి మ్యాచ్‌లో ఓడిన టీమిండియా నాలుగో స్థానంలో ఉంది. ఈ క్రమంలో నెట్ రన్ రేట్ మైనస్ 2.900కు చేరింది. ఇప్పుడు సెమీఫైనల్‌కు చేరుకోవాలంటే టీమ్ ఇండియా తన మిగిలిన మ్యాచ్‌లలో తప్పకుండా గెలిచి తీరాలి.

**ఎవరు గెలుస్తారంటే..**

ఇక భారత మహిళల జట్టు, పాకిస్తాన్ మహిళల జట్టు మధ్య ఇప్పటివరకు మొత్తం 15 టీ20 అంతర్జాతీయ మ్యాచ్‌లు జరిగాయి. అందులో భారత జట్టు 12 విజయాలు సాధించగా, పాకిస్తాన్ మహిళల జట్టు 3 మాత్రమే గెలిచింది. ఇలాంటి పరిస్థితుల్లో టీ20లో పాకిస్తాన్ కంటే భారత జట్టు చాలా ముందుందని చెప్పవచ్చు. మహిళల టీ20 ప్రపంచకప్‌లో ఇప్పటి వరకు ఇరు జట్ల మధ్య మొత్తం 7 మ్యాచ్‌లు జరిగాయి.

**చివరిసారి**

అందులో భారత జట్టు 5, పాకిస్థాన్ 2 మ్యాచ్‌లు గెలిచాయి. చివరిసారి 2022 టీ20 ప్రపంచకప్‌లో ఇరు జట్లు తలపడగా, భారత జట్టు 7 వికెట్ల తేడాతో విజయం సాధించింది. ఏ లెక్కన చూసినా కూడా టీమిండియా జట్టుకే గెలిచే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. కానీ ఇటీవల శ్రీలంకను ఓడించిన పాకిస్తాన్, మంచి ఫాంలో ఉన్న నేపథ్యంలో రేపు ఏం జరుగుతుందో ఉంటుందో చూడాలి మరి.

మహిళల టీ20 ప్రపంచకప్ కోసం ఇరు జట్ల స్క్వాడ్‌లు:

భారత మహిళల జట్టు: హర్మన్‌ప్రీత్ కౌర్ (కెప్టెన్), స్మృతి మంధాన (వైస్ కెప్టెన్), యాస్తికా భాటియా (వికెట్), షఫాలీ వర్మ, దీప్తి శర్మ, జెమీమా రోడ్రిగ్స్, రిచా ఘోష్ (వికె), పూజా వస్త్రాకర్, అరుంధతీ రెడ్డి, రేణుకా సింగ్, దయాళన్ హేమలత , ఆశా శోభన, రాధా యాదవ్, శ్రేయాంక పాటిల్, సజీవన్ సజ్నా

పాకిస్తాన్ మహిళల జట్టు: మునిబా అలీ (**WK**), గుల్ ఫిరోజా, సిద్రా అమీన్, నిదా దార్, ఫాతిమా సనా (**C**), అలియా రియాజ్, తుబా హసన్, సదాఫ్ షమాస్, నష్రా సంధు, దయానా బేగ్, ఇరామ్ జావేద్, ఒమైమా సోహైల్, సయ్యదా అరుబ్ షా, తస్మియా రుబాబ్

# మళ్లీ నోరు జారిన సంజయ్ మంజ్రేకర్..

*ఉత్తరాది ఆటగాళ్లంటూ విద్వేషపూరిత వ్యాఖ్యలు*

టీమిండియా మాజీ క్రికెటర్ సంజయ్ మంజ్రేకర్ మరోసారి నోరు జారాడు. ఉత్తరాది క్రికెటర్ల గురించి తనకు తెలియదంటూ వివాదాస్పద వ్యాఖ్యలు చేసి వార్తల్లో నిలిచాడు. దాంతో అతనిపై నెటిజన్లు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గతంలో స్టార్ ఆల్‌రౌండర్ రవీంద్ర జడేజాను ఉద్దేశించి 'బిట్స్ అండ్ పీసెస్'అనే వ్యాఖ్యలు చేసి మంజ్రేకర్ తీవ్ర విమర్శలు ఎదుర్కొన్న విషయం తెలిసిందే.



సహచర కామెంటేటర్ హర్షా భోగ్లేతో కూడా అనుచితంగా ప్రవర్తించాడు. తరుచూ సంజయ్ మంజ్రేకర్ నోరు జారుతుండటంతో బీసీసీఐ కొంతకాలం అతనిపై చర్యలు తీసుకుంది. ఐపీఎల్ కామెంట్రీ ప్యానెల్ నుంచి తొలగించింది. ఆ తర్వాత మళ్లీ కామెంట్రీ ప్యానెల్‌కు వచ్చిన సంజయ్ మంజ్రేకర్.. మహిళల టీ20 ప్రపంచకప్ 2024 సందర్భంగా అనుచిత వ్యాఖ్యలు చేశాడు.

**ఉత్తరాది ఆటగాళ్లంటూ...**

శుక్రవారం భారత్ వర్సెస్ న్యూజిలాండ్ మధ్య జరిగిన మ్యాచ్‌కు సంజయ్ మంజ్రేకర్ కామెంటేటర్‌గా వ్యవహరించారు. ఈ మ్యాచ్ సందర్భంగా సహచర కామెంటేటర్‌తో మాట్లాడుతూ వివాదాస్పద వ్యాఖ్యలు చేశాడు. భారత మహిళా జట్టు ఫీల్డింగ్ కోచ్ మునిష్ బాలి గురించి మాట్లాడుతూ.. 'ఉత్తరాది క్రికెటర్ల' గురించి తనకు పెద్దగా అవగాహన లేదన్నాడు.

'నన్ను మీరు క్షమించాలి. బాలిని నేను గుర్తించలేకపోయా. ఉత్తరాది నుంచి వచ్చే క్రికెటర్లపై నాకు పెద్దగా అవగాహన లేదు.'అని సంజయ్ మంజ్రేకర్ వ్యాఖ్యానించాడు. అయితే ఈ వ్యాఖ్యలను నెటిజన్లు తప్పుబడుతున్నారు.

**జాతీయ జట్టు కోచ్ తెలియదా..?**

బాలి అండర్ -19 పురుషుల జట్టుకు కోచ్‌గా వ్యవహరించి జాతీయ స్థాయికి ఎదిగాడని, అతను తెలియకపోవడం ఏంటని ప్రశ్నిస్తున్నారు. ఇంకా ముంబై ఆధిపత్యమే కొనసాగాలని భావిస్తున్నారా? అని విమర్శలు గుప్పించారు.

ఆటగాళ్లు, భారత జట్ల కోచ్‌ల గురించి తెలియని వారిని బీసీసీఐ కామెంటేటర్‌గా ఎందుకు కొనసాగిస్తుందని విమర్శించారు. కనీసం భారత జట్టు కోచ్‌ల గురించి తెలియకుండా కామెంట్రీ ఎలా చేస్తారని మండిపడుతున్నారు.

**జడేజాను సైతం..**

వన్డే ప్రపంచకప్ 2019 సెమీస్ సందర్భంగా రవీంద్ర జడేజాను ఉద్దేశించి 'బిట్స్ అండ్ పీసెస్' ఆటగాడని సంజయ్ మంజ్రేకర్ వ్యాఖ్యానించాడు. ఈ వ్యాఖ్యలపై జడేజా ఘాటుగా బదులిచ్చాడు. అయితే తన వ్యాఖ్యలను అపార్థం చేసుకున్నారని, ఇంగ్లీష్ భాష సమస్య వల్లే ఇలా జరిగిందని మంజ్రేకర్ వివరణ ఇచ్చుకున్నాడు.

జడేజాను తక్కువ చేసి మాట్లాడనని అపార్థం చేసుకున్నారని, కానీ తన ఉద్దేశం అది కాదని స్పష్టం చేశాడు. నాన్ స్పెషలిస్ట్ అనే పదం వాడితే గొడవే ఉండేది కాదని చెప్పుకొచ్చాడు.

### మహిళల టీ20 ప్రపంచకప్..

# ఆస్ట్రేలియా శుభారంభం.. శ్రీలంక ఓటమి

*మహిళల టీ20 ప్రపంచ కప్‌లో ఆస్ట్రేలియా శుభారంభం చేసింది. షార్జా వేదికగా శ్రీలంకతో జరిగిన మ్యాచ్‌లో 6 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. టాస్ గెలిచి తొలుత బ్యాటింగ్ చేసిన శ్రీలంక.. నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 93 పరుగులే చేసింది. ఈ లక్ష్యఛేదనలో ఆస్ట్రేలియా తొలుత తడబడినా.. తర్వాత పుంజుకుని విజయాన్ని అందుకుంది. 14.2 ఓవర్లలో 4 వికెట్లు కోల్పోయి టార్గెట్‌ని ఛేదించింది. ఓపెనర్ బెత్ మూనీ (43: 38 బంతుల్లో 4 ఫోర్లు) రాణించింది. ఎల్లీస్ పెర్రీ (17), ఆష్లేన్ గార్డ్‌నర్ (12) పరుగులు చేశారు. శ్రీలంకకు వరుసగా ఇది రెండో ఓటమి.*

*శ్రీలంక బ్యాటర్లలో హర్షిత సమరవిక్రమ (23), నీలాక్షి డి సిల్వా (29), అనుష్క సంజీవని (16) పరుగులు చేయగా.. మిగతా బ్యాటర్లంతా సింగిల్ డిజిట్ స్కోరుకే పరిమితమయ్యారు. విష్మి గుణరత్నే(0), చమరి ఆటపట్టు (3), కవిషా దిల్హరి (5), హాసిని పెరీరా (6) ఘోరంగా విఫలమయ్యారు. ఆస్ట్రేలియా బౌలర్లలో మెగాన్ షట్ 3, మోలినెక్స్ 2, ఆష్లే గార్డనర్, జార్జియా వేర్హామ్ తలో వికెట్ పడగొట్టారు.*



# తైక్వాండోలో రూప బేయర్ చరిత్ర సృష్టించింది..

*- వరల్డ్ టాప్-10లో నిలిచిన తొలి భారత్ అథ్లెట్‌గా ఘనత*



అరుణాచల్ ప్రదేశ్‌కు చెందిన తైక్వాండో అథ్లెట్ రూప బేయర్ రికార్డు పుస్తకాల్లో తన పేరును లిఖించుకుంది. వరల్డ్ ర్యాంకింగ్స్‌లో టాప్-10లో నిలిచిన తొలి భారత తైక్వాండో అథ్లెట్‌గా ఘనత సాధించింది. వరల్డ్ తైక్వాండో తాజాగా రిలీజ్ చేసిన పూమ్సే వరల్డ్ ర్యాంకింగ్స్‌లో రూప 9వ స్థానానికి చేరుకుంది.

కొంతకాలంగా రూప పూమ్సే విభాగంలో సత్తాచాటుతోంది. 2021లో 123వ ర్యాంక్‌లో ఉన్న ఆమె.. 2022లో 42వ స్థానానికి, గతేడాది 12వ స్థానానికి ఎగబాకింది. తాజాగా టాప్-10లోకి అడుగుపెట్టి భారత తైక్వాండోలో చారిత్రాత్మక మైలురాయిని చేర్చింది. తైక్వాండోలో ఏ విభాగంలోనైనా టాప్-10 ర్యాంక్ సాధించిన తొలి భారత అథ్లెట్‌గా రూప ఘనత సాధించింది.

ఆసియాలో ఆమె నం.1 ర్యాంక్‌లో ఉన్నది. ఈ ఏడాది మేలో జరిగిన ఏషియన్ తైక్వాండో పూమ్సే చాంపియన్‌షిప్‌లో కాంస్యం గెలుచుకున్న ఆమె.. సీనియర్ 1 వ్యక్తిగత పూమ్సే ఈవెంట్‌లో భారత్‌కు మొట్టమొదటి పతకాన్ని అందించిన అథ్లెట్‌గా చరిత్ర సృష్టించింది.

### ఐపీఎల్ 2025:

# రిటెన్షన్ రూల్‌ను మార్చాలి..

*- బీసీసీఐని కోరిన ఫ్రాంచైజీలు*

ఐపీఎల్ 2025 మెగా వేలానికి సంబంధించిన రిటెన్షన్ రూల్స్‌ను భారత క్రికెట్ నియంత్రణ మండలి(బీసీసీఐ) ప్రకటించింది. రైట్ టు మ్యాచ్(ఆర్‌టీఎమ్) కార్డ్ రూల్‌ను మళ్లీ ప్రవేశపెట్టింది. ఆర్‌టీఎమ్ కార్డుతో కలిపి ప్రతీ ఫ్రాంచైజీ ఆరుగురు ఆటగాళ్లను రిటెన్ చేసుకునేందుకు అనుమతిచ్చింది.

అట్టిపెట్టుకున్న ఐదుగురి ఆటగాళ్ల కోసం రూ.75 కోట్లు ఖర్చు చేయాల్సి ఉంటుంది. ప్రతీ జట్టు పర్స్ వాల్యూను రూ. 120 కోట్లకు పెంచారు. రిటైన్ చేసుకునే ఆటగాళ్లకు వరుసగా రూ. 18 కోట్లు, రూ. 14 కోట్లు, రూ. 11 కోట్లు ఇవ్వాల్సి ఉంటుంది. నాలుగు, ఐదో ఆటగాడిని తీసుకోవాలనుకుంటే తిరిగి రూ. 18 కోట్లు, రూ. 14 కోట్లు ఇవ్వాల్సి ఉంటుంది. అక్టోబర్ 31లోను రిటెన్షన్ జాబితాలను సమర్పించాలని 10 ఫ్రాంచైజీలను ఆదేశించింది.

ఐపీఎల్ 2022 మెగా వేలంలో ఆర్‌టీఎమ్ కార్డ్‌ను పక్కనపెట్టిన బీసీసీఐ.. ఈసారి ఆ రూల్ కాస్త మార్చి తీసుకొచ్చింది. అయితే ఈ నయా ఆర్‌టీఎమ్ రూల్‌పై ఫ్రాంచైజీలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నట్లు తెలుస్తోంది. ఈ నయా రూల్‌పై పునరాలోచన చేయాలని ఫ్రాంచైజీలు బీసీసీఐని కోరినట్లు వార్తలు వస్తున్నాయి.

**రైట్ టు మ్యాచ్(ఆర్‌టీఎమ్) నయా రూల్ ఏంటంటే..?**

మెగా వేలానికి వదిలేసిన తమ ఆటగాళ్ల నుంచి ఫ్రాంచైజీలు ఆర్‌టీఎమ్ కార్డ్ ద్వారా ఒకరిని తిరిగి కొనుగోలు చేయవచ్చు. అయితే గతంలో ఈ రూల్ ప్రకారం.. ప్రత్యర్థి ఫ్రాంచైజీ బిడ్ వేసిన ధరను చెల్లించి జట్టులోకి తీసుకునేది. కానీ ఈ సారి బీసీసీఐ ఈ రూల్‌ను మార్చింది. బిడ్ వేసిన టీమ్‌కు సదరు ప్లేయర్‌ను తీసుకునేందుకు మరో అవకాశం ఇచ్చింది. మరోసారి బిడ్ వేసే వెసులుబాటు కల్పించింది. అప్పుడు ఆ ఆ ధరను చెల్లిస్తేనే ఆర్‌టీఎమ్ కింద తమ ఆటగాడిని ఫ్రాంచైజీ తీసుకోవచ్చు.

ఉదాహరణకు సన్‌రైజర్స్ హైదరాబాద్‌కు చెందిన ట్రావిస్ హెడ్‌ను ఆ జట్టు వేలంలోకి వదిలేసింది. వేలంలో ఆర్‌సీబీ అతని కోసం రూ. 12 కోట్ల వరకు బిడ్ వేసి దక్కించుకుంది. అప్పుడు సన్‌రైజర్స్ హైదరాబాద్ ఆర్‌టీఎమ్ కార్డుతో ట్రావిస్ హెడ్‌ను తీసుకోవాలనుకుంది. పాత రూల్ ప్రకారం రూ. 12 కోట్లు చెల్లించి తీసుకోవచ్చు. కానీ బీసీసీఐ నయా రూల్ ప్రకారం ఆర్‌సీబీ మరోసారి బిడ్ వేయవచ్చు. అప్పుడు ఆర్‌సీబీ 13 కోట్లకు బిడ్ వేస్తే.. సన్‌రైజర్స్ ఆ డబ్బులను చెల్లించి తీసుకోవాల్సి ఉంటుంది. లేదంటే ట్రావిస్ హెడ్ ఆర్‌సీబీకి దక్కుతాడు.

**ఫ్రాంచైజీల అసంతృప్తి..**

ఆర్‌టీఎమ్ నయా రూల్‌పై ఫ్రాంచైజీలు అసంతృప్తిగా ఉన్నట్లు తెలుస్తోంది. ఆర్‌టీఎమ్ ప్రాథమిక ఉద్దేశానికి విరుద్ధంగా ఈ నయా రూల్ ఉందని, ఆటగాడి అసలు విలువ తెలుసుకోకుండా చేస్తుందని ఓ ఫ్రాంచైజీ అధికారి తెలిపాడు. అంతేకాకుండా ఉద్దేశపూర్వకంగా ఆటగాడి ప్రైజ్‌ను పెంచడానికి ఆస్కారం ఇస్తుందన్నాడు. ఇప్పటికే ఈ విషయంపై బీసీసీఐకి ఫిర్యాదు చేసినట్లు తెలిపాడు. ఈ నయా ఆర్‌టీఎమ్ రూల్.. జట్లు ఉపయోగించకుండా వేలంలో పోటీ పెంచేందుకు తెచ్చినట్లుగా ఉందని క్రికెట్ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.



# బెంగాల్‌లో మరో ఘోరం

## ఒంటినిండా గాయాలతో బాలిక మృతదేహం లభ్యం

కోల్‌కతా: పశ్చిమ బెంగాల్‌లో మరో ఘోరం చోటుచేసుకుంది. కోల్‌కతా వైద్యురాలి హత్యాచార ఘటన మరువకముందే.. మరో బాలిక ఒంటినిండా గాయాలతో మృతదేహమై లభించింది. శుక్రవారం కోచింగ్ క్లాస్‌కు వెళ్లిన 11ఏళ్ల బాలిక అనుమానాస్పద స్థితిలో ప్రాణాలు కోల్పోవడంతో ప్రజల్లో ఆగ్రహ జ్వాలలు చెలరేగాయి. బెంగాల్‌లోని సౌత్ 24 పరగణాస్ జిల్లాకు చెందిన బాలిక కోచింగ్ క్లాస్‌కు హాజరయ్యేందుకు శుక్రవారం ఇంటినుంచి వెళ్లింది. రాత్రి అయినా రాకపోవడంతో కుటుంబసభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. బాలిక కోసం గాలిస్తున్న క్రమంలో శనివారం తెల్లవారుజామున పొలంలో ఆమె మృతదేహం లభ్యమైంది. ఒంటినిండా గాయాలు ఉండటంతో కిడ్నాప్ చేసి హత్య చేసి ఉంటారని పోలీసులు అనుమానిస్తున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టానికి తరలించి నివేదికల ఆధారంగా తదుపరి చర్యలు తీసుకుంటామన్నారు. అయితే అనుమానితుడిగా మోస్తకిన్ సర్దార్ అనే 19 ఏళ్ల యువకుడిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ ఘటనతో ఆగ్రహించిన గ్రామస్థులు తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. కర్రలతో పోలీసు స్టేషన్‌పై దాడి చేసి, అవుట్ పోస్టుకు నిప్పుపెట్టారు. దీంతో పరిస్థితిని అదుపులోకి తెచ్చేందుకు పోలీసులు భద్రతా బృందాలను మోహరించారు. కాగా బాలికపై అత్యాచారం జరిగి ఉంటుందని కేంద్ర మంత్రి, బాజపా రాష్ట్ర అధ్యక్షుడు సుకాంత మజుందార్ పేర్కొన్నారు. ఇన్ని అఘాయిత్యాలు జరుగుతున్నా బెంగాల్ ప్రభుత్వం నిందితులపై కఠిన చర్యలు తీసుకోకపోవడం వల్లే మరో అమాయక బాలిక ప్రాణాలు కోల్పోయిందని మండిపడ్డారు. ముఖ్యమంత్రి మమతాబెనర్జీ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.



# తల వొంచడంవల్ల లాభమేంటి: రాహుల్ విసుర్లు

ముంబయి: భాజపా సర్కారు ప్రజలను భయపెడుతూ.. రాజ్యాంగాన్ని ధ్వంసం చేస్తోందని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ తీవ్ర ఆరోపణలు చేశారు. మహారాష్ట్రలోని కొల్హాపూర్లో ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహావిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న రాహుల్ ఈ వ్యాఖ్యలు చేశారు. సింధుదుర్గ్ జిల్లాలోని రాజ్‌కోట్‌లో 35 అడుగుల శివాజీ విగ్రహం కుప్పకూలిన ఘటనను ఉద్దేశిస్తూ.. భాజపా సర్కారుపై తీవ్ర విమర్శలు గుప్పించారు. 'ప్రజలను భయపెడుతూ, రాజ్యాంగాన్ని, ఆయా సంస్థలను నాశనం చేస్తూ.. ఇప్పుడు ఛత్రపతి శివాజీ ఎదుట తలవంచి నమస్కరించడం వల్ల ఎలాంటి ప్రయోజనం లేదు. శివాజీ అందించిన సందేశం దేశమంతటికీ వర్తిస్తుంది. ఛత్రపతి, షాహూ మహరాజ్ లాంటి యోధులు లేకపోయివుంటే. నేడు మనకు రాజ్యాంగం ఉండేది కాదు' అని ప్రధాని మోదీని ఉద్దేశిస్తూ వ్యాఖ్యానించారు. కాగా.. భారీ వర్షాల కారణంగా ఈ ఏడాది ఆగస్టులో రాజ్‌కోటలో 35 అడుగుల శివాజీ విగ్రహం కుప్పకూలిన సంగతి తెలిసిందే. ఈ ఘటన రాజకీయంగా దుమారం రేపింది. నాణ్యతా లోపం కారణంగా విగ్రహం కూలిపోయిందంటూ రాష్ట్ర ప్రభుత్వంపై ప్రతిపక్షాలు విమర్శలు చేశాయి. ఈ ఘటన చోటుచేసుకున్న తర్వాత రాష్ట్రంలో పర్యటించిన ప్రధాని మోదీ.. శివాజీకి తలవంచి క్షమాపణలు తెలిపారు. తాజాగా కొల్హాపూర్‌లో శివాజీ విగ్రహాన్ని ఆవిష్కరించిన రాహుల్.. నాడు ప్రధాని ప్రసంగాన్ని ఉద్దేశిస్తూ తీవ్ర విమర్శలు గుప్పించారు.

# పక్కా స్కెచ్‌తో ఆపరేషన్

**దండకారణ్య ఎన్‌కౌంటర్‌పై పోలీస్ వర్షన్ • ప్రస్తుత ఎన్‌కౌంటర్‌తో ఏడాదిలో 188మంది హతం**



ఛత్తీస్‌గఢ్: పోలీస్ దళాల బూట్ల చప్పుళ్ల మధ్య దంతెవాడ దండకారణ్యం నిర్వికారంగా కనిపిస్తోంది. భయం గుప్పిట్లో బిక్కుబిక్కుమంటోంది. పోలీస్ తుపాలకు చప్పుళ్లతో నిన్నటి రోజున దంతెవాడ -నారాయణపూర సరిహద్దులు దద్దరిల్లిన విషయం తెలిసిందే. ఛత్తీస్‌గఢ్‌లోని దంతెవాడ-నారాయణపూర సరిహద్దులో శుక్రవారం జరిగిన ఎన్‌కౌంటర్లో 36మంది మావోయిస్టులు ప్రాణాలు కోల్పోయారు. 31మంది మృతదేహాలను భద్రతాబలగాలు స్వాధీనం చేసుకున్నాయి. భారీ ఆపరేషన్ నిర్వహించిన విధానం, కీలక వివరాలను పోలీసు ఉన్నతాధికారులు శనివారం మీడియాకు వెల్లడించారు.

ఈ ఎన్‌కౌంటర్లో డిస్ట్రిక్ట్ రిజర్వ్ గార్డ్ (డీఆర్జి)కి చెందిన 1500 మంది పోలీసులు పాల్గొన్నారని దంతెవాడ అడిషనల్ ఎస్పీ ఆర్కే బర్మన్ వెల్లడించారు. పక్కా వ్యూహంతో రెండు రోజులపాటు ఆపరేషన్ నిర్వహించామన్నారు. అక్టోబరు 3 ఉదయమే ఆపరేషన్ ప్రారంభించామన్నారు. 'మావోయిస్టులకు చెందిన కంపెనీ నెంబర్ 6, తూర్పు బస్తర్ డివిజన్ దళాలు గవాడి, థుల్థులి, నెందూర్, రెంగవయా గ్రామాల్లో ఉన్నట్లు విశ్వసనీయవర్గాల సమాచారం వచ్చింది. రూఢీ చేసుకున్నాకే ఆపరేషన్ మొదలుపెట్టాం' అని బర్మన్ తెలిపారు.

'ఆపరేషన్ చేపట్టేందుకు భద్రతాబలగాలు తీవ్రంగా శ్రమించాయి. మావోయిస్టుల కంట పడకుండా ఎత్తైన కొండ ప్రాంతానికి చేరుకునేందుకు 10 కి.మీ మేర ద్విచక్రవాహనాలపై వెళ్లి, ఆ తర్వాత 12 కి.మీ మేర నడవాల్సి వచ్చింది. శుక్రవారం మధ్యాహ్నం 1 గంట ప్రాంతంలో మావోయిస్టులకు, భద్రతా బలగాలకు మధ్య కాల్పులు ప్రారంభమయ్యాయి. నెందూర్, థులులి గ్రామాల్లో చీకటి పడేవరకు కొనసాగాయి. శుక్రవారమే 28 మృతదేహాలను స్వాధీనం చేసుకోగా.. శనివారం మరో 9 లభ్యమయ్యాయి. ఈ ఆపరేషనుకు సెంట్రల్ రిజర్వ్ పోలీసు బలగాలు కూడా సహకారం అందించాయి' అని ఆర్కే బర్మన్ వెల్లడించారు.

మృతి చెందిన మావోయిస్టులను పీపుల్ లిబరేషన్ గెరిల్లా ఆర్మీకి చెందిన వారిగా గుర్తించామని బస్తర్ రేంజ్ ఐజీ సుందర్ రాజ్ పేర్కొన్నారు. మృతదేహాలను పూర్తిస్థాయిలో పరిశీలించిన తర్వాత వారు ఎవరెవరన్నది తేలుతుందని చెప్పారు. ఈ ఆపరేషన్లో ఓ జవానుకు తీవ్ర గాయాలయ్యాయని, ప్రస్తుతం అతడికి చికిత్స కొనసాగుతుందన్నారు. భారీ మొత్తంలో ఆయుధాలను స్వాధీనం చేసుకున్నట్లు సుందర్రాజ్ తెలిపారు. ఏకే-47 రైఫిల్, ఎస్ఎల్ఆర్, ఇన్సాస్, ఎల్ఎంజీతోపాటు, మందుగుండు సామగ్రిని స్వాధీనం చేసుకున్నామన్నారు. తాజా ఎన్‌కౌంటర్‌తో బస్తర్ రీజియన్‌లో ఈ ఏడాది మృతి చెందిన మావోయిస్టుల సంఖ్య 188కి చేరింది. చివరిగా ఏప్రిల్ 16న కాన్కేర్ జిల్లాలో జరిగిన ఎన్కౌంటర్‌లో 29 మంది మృతి చెందారు. వారిలో ఉన్నత క్యాడర్‌కు చెందిన వారు సైతం ఉన్నట్లు అప్పట్లో పోలీసులు వెల్లడించారు.

# 'డ్రగ్స్ సొమ్ముతో ఎన్నికల్లో పోటీ'

**కాంగ్రెస్‌పై ప్రధాని మోదీ విసుర్లు**



ముంబయి: ప్రధాని నరేంద్రమోదీ కాంగ్రెస్ పార్టీపై మండిపడ్డారు. డ్రగ్స్ సొమ్ముతో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో పోటీ చేస్తోందని విమర్శించారు. ఇటీవల ఢిల్లీలో రూ.వేల కోట్ల విలువైన డ్రగ్స్ పట్టివేత కేసులో కాంగ్రెస్ నేత ప్రమేయం ఉన్నట్లు ఆరోపణలు వచ్చిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో శనివారం మహారాష్ట్రలోని వాసంలో నిర్వహించిన సభలో పాల్గొన్న ప్రధాని డ్రగ్స్ కేసును ప్రస్తావించారు. యువతను కాంగ్రెస్ మాదకద్రవ్యాల వైపునెట్టి.. ఆ సొమ్ముతో ఎన్నికల్లో గెలవాలని భావిస్తోందని ఆరోపించారు.

కాంగ్రెస్‌ను అర్బన్ నక్సల్స్ ముఠా పాలిస్తోందని, ఆ పార్టీ ప్రమాదకరమైన అజెండాను ఓడించేందుకు ప్రజలంతా ఏకం కావాలని పిలుపునిచ్చారు. భారత్‌కు వ్యతిరేకంగా వ్యవహరించే వ్యక్తులతో కాంగ్రెస్ ఎంత సన్నిహితంగా ఉంటుందో ప్రజలు గమనించాలని అన్నారు. బ్రిటిష్ పాలకుల మాదిరిగా కాంగ్రెస్ కూడా దళితులు, వెనుకబడిన వర్గాలు, గిరిజనులను తమతో సమానంగా పరిగణించదని దుయ్యబట్టారు. భారతదేశాన్ని ఎప్పటికీ ఒకే కుటుంబం పాలించాలని వారు భావిస్తారని ఆరోపించారు. మహారాష్ట్ర పర్యటనలో భాగంగా ప్రధాని మోదీ స్థానికంగా ఉన్న జగదాంబ మాత ఆలయంలో పూజలు చేశారు. అనంతరం సంత్ సేవా లాల్ మహారాజ్ సమాధి వద్దకు వెళ్లి సంప్రదాయ ఢంకా వాయించారు. బంజారా విరాసత్ మ్యూజియాన్ని ప్రారంభించారు. ముంబయిలో మొట్టమొదటి భూగర్భ మెట్రో లైన్‌ను ప్రారంభించారు. పీఎం కిసాన్ సమ్మాన్ నిధి పథకం కింద 18వ విడత నిధులు విడుదల చేశారు. దీని ద్వారా సుమారు 9.4 కోట్ల మంది రైతులకు సుమారు రూ.20,000 కోట్ల సహాయం అందింది.

# ఓపిక నశించింది.. ఇదే చివరి ఛాన్స్!

**ఈ-శ్రమ్ అంశంపై సుప్రీం వ్యాఖ్య**



ఢిల్లీ: వలస కార్మికులకు రేషన్ కార్డుల జారీలో జాప్యం చేస్తున్న రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలపై సుప్రీం కోర్టు తీవ్ర అసహనం వ్యక్తం చేసింది. ఈ-శ్రమ్ పోర్టల్‌లో పేర్లు నమోదు చేసుకున్న వలస కార్మికులకు రేషన్ కార్డుల జారీ ఎందుకు ఆలస్యమవుతుందో చెప్పాలని నిలదీసింది. రేషన్ కార్డుల కోసం ఈ-శ్రమ్ పోర్టల్లో నమోదు చేసుకున్న వలస కార్మికులకు కార్డుల జారీలో జరుగుతున్న జాప్యంపై రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలపై సుప్రీంకోర్టు తీవ్ర అసహనం వ్యక్తం చేయడం ఇదే మొదటిసారి కాదు. అయితే, సమస్య అలాగే ఉండటంతో.. రాష్ట్రాల తీరు ఆందోళనకరమని, ఈ విషయంలో తమకిక ఓపిక నశించిందని కూడా సుప్రీంకోర్టు వ్యాఖ్యానించింది.

'ఈ అంశంలో ఎలాంటి ఉదాసీనతకు చోటులేదని మరోసారి స్పష్టంగా చెబుతున్నాం. ఇక మాకు ఓపిక నశించింది. మా ఉత్తర్వులు పాటించేందుకు మీకిదే చివరి అవకాశం. లేదంటే మీ కార్యదర్శులు కోర్టుకు రావాల్సి ఉంటుంది' అని సుప్రీంకోర్టు ధర్మాసనం హెచ్చరించింది. ఈ వ్యవహారంపై నవంబరు 19లోగా కేంద్రం, రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలు తగిన చర్యలు తీసుకోవాలని విస్పష్టంగా తేల్చిచెప్పింది.

కోవిడ్ సమయంలో వలస కార్మికులు ఎదుర్కొన్న ఇబ్బందులను పరిగణనలోకి తీసుకుని.. సర్వోన్నత న్యాయస్థానం 2020లో దీనిపై సుమోటోగా విచారణ చేపట్టింది. ఈ క్రమంలోనే జాతీయ ఆహార భద్రత చట్టంకింద కోటాతో సంబంధం లేకుండా.. ఈశ్రమ్ పోర్టల్‌లో దరఖాస్తు చేసుకున్న దాదాపు 8 కోట్ల వలస కార్మికులకు రేషన్‌కార్డులు జారీ చేయాలని 2021లో అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలను ఆదేశించింది. అయితే, ఇప్పటివరకు కొన్ని రాష్ట్రాలు మాత్రమే ప్రక్రియను పూర్తి చేయగా.. మిగతా రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలు జాప్యం చేస్తున్నాయి. దీంతో సుప్రీంకోర్టు మరోసారి ఆగ్రహం వ్యక్తం చేసింది.

